
# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 219 | హైదరాబాద్ | శనివారం 21-02-2026 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

స్కూల్ స్టూడెంట్‌లా పాక్ ప్రధాని..
ప్రపంచ దేశాధినేతల ముందు అభాసుపాలైన షరీఫ్!

## టెక్నాలజీలో భారత్ కీలక ముందడుగు..
## 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక!



11లో

- అమెరికా నేతృత్వంలోని 'పాక్స్ సిలికా' టెక్ కూటమిలో భారత్ చేరిక
- ఏఐ, సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేయడమే లక్ష్యం
- టెక్నాలజీ తయారీలో చైనా ఆధిపత్యాన్ని తగ్గించే వ్యూహాత్మక అడుగు
- భారత్ సెమీకండక్టర్ మిషన్‌కు భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం


11లో

ఆరు ఈకామర్స్ సంస్థలకు
## కేంద్రం నోటీసులు

- డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్ల అమ్మకంపై కేంద్రం సీరియస్
- నోటీసులు అందుకున్న వాటిలో ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్ వంటి సంస్థలు
- కొనుగోలుదారుల వివరాలతో సహా పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశం

## తెలంగాణలో
## 'ఏఐ స్టార్టప్ విలేజ్'..



11లో


- ఏఐకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం
- భారతదేశాన్ని ప్రపంచ ఏఐ పవర్‌హౌస్‌గా నిర్మించాలి
- ఢిల్లీలోని ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి


11లో

## భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు
### వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్

- ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్
- ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం
- త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను ప్రారంభించనున్న భారత్


## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!


11లో

- లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన
- శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోపణ
- చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్
- జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్..

- ఏప్రిల్ 1 నుంచి టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపుల రద్దుకు ప్రతిపాదన
- ఇకపై ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే టోల్ రుసుముల వసూలు
- 98 శాతానికి పైగా ఫాస్టాగ్ వినియోగంతో డిజిటల్ చెల్లింపుల వైపు మొగ్గు
- ట్రాఫిక్ జామ్‌ల తగ్గింపు, సమయం ఆదా లక్ష్యంగా కేంద్రం కీలక నిర్ణయం


11లో




## ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కు హాజరైన సీఎం చంద్రబాబు

- ఢిల్లీ ఏఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏపీని ఏఐ-క్వాంటం హబ్‌గా మార్చే దిశగా ప్రణాళికలు
- ఐబీఎం, ఐఐటీ మద్రాస్ సహా ఏడు ప్రపంచ స్థాయి సంస్థలతో కీలక ఒప్పందాలు
- లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణకు మార్గం
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు

11లో

## బల్దియా 'త్రిశూల' వ్యూహం..
## ఉద్యోగుల పాలిట 'శాపం'!

- డెప్యూటేషన్ల దందా.. విభజన గందరగోళం: కునారిల్లుతున్న గ్రేటర్ పాలన..
- అధికార గణం 'సిండికేట్' రాజకీయం:మాతృ కేడర్ మనుగడ ప్రశ్నార్థకం..!
- స్థానికతను విస్మరించిన బదిలీల ప్రక్రియ.."

12లో




నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో, ఆత్మగౌరవం కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో.. నేడు స్థానికత అనే ప్రాథమిక హక్కు ఆవిరైపోతోంది. బ్యూరోక్రాట్ల మోనోపాలీ (ఏకఛత్రాధిపత్యం) కారణంగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ లో క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల హక్కులు, ప్రమోషన్లు, గుర్తింపు అటకెక్కుతున్నాయి.బల్దియా వ్యవస్థను నమ్ముకుని, ఏళ్ల తరబడి సేవ చేస్తున్న ప్రతి ఉద్యోగి ఇప్పుడు కంట తడి పెడుతున్న పరిస్థితి.

పరిశోధనాత్మక పాత్రికేయులు
ఎం. వేణుగోపాల్.. వీ. జీ

భారత శక్తి

# ప్రజలను సోమరులుగా చేస్తున్నారా ?

ఉచితాలపై సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాలను తలంటిది. సంక్షేమం పేరుతో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను సోమరులుగా చేస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజలు పనిచేయడానికి ఇష్టపడని కల్చర్ పెరిగిపోతుందని, ఇది మంచిది కాదని అభిప్రాయపడింది. ఈ క్రమంలో పంచుకుంటూ పోతే అభివృద్ధికి ఏమీ మిగలదని మండిపడింది. తమిళనాడు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇది ఒక్క తమిళనాడు సమస్యే కాదని, అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుందని వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే 'ఉచితాల'పై సుప్రీంకోర్టు గురువారం ఉదయం తీవ్ర విమర్శలు చేసింది. ఉచిత ఆహారం, విద్యుత్తును అందించడం కొనసాగిస్తే వాస్తవ అభివృద్ధికి ఎలా నిధులు సమకూర్చుకుంటారో చెప్పాలని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. త్వరలోనే ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలుకు డీఎంకే ప్రభుత్వం ఆమోదించింది. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సబ్సిడీల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న రాష్ట్రాలు.. అభివృద్ధికి నిధులు కేటాయించకపోడంపై సర్వోన్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ముఖ్యంగా ఆర్థిక స్థోమత ఉన్నవారికి విచక్షణారహితంగా ఉచిత పథకాలను అందజేయడం వల్ల పని చేయకుండానే ప్రతిఫలం లభించే సంస్కృతి ఏర్పడిందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఈ పథకాన్ని చివరి నిమిషంలో ఎందుకు ప్రకటించారో వివరించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. భారతదేశ రాజకీయాల్లో ఉచిత పథకాలు ఓ బలమైన ఆయుధంగా మారాయి. ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు, అమలు చేసే పథకాలు ఇప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం వద్ద తీవ్ర చర్చకు దారితీశాయి. తాజాగా తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకంపై సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అసహనం, దేశ ఆర్థిక భవిష్యత్తుపై ఉన్న ఆందోళనను ప్రతిబింబిస్తోంది. తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్తును అందించాలని నిర్ణయించింది. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ పంచోలిలతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, రెవెన్యూ లోటును పట్టించుకోకుండా ఇటువంటి నిర్ణయాలు ఎలా తీసుకుంటారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం కాదని, కానీ 'అర్హత' లేని వారికి కూడా ఉచితాలు పంచడం సరికాదని స్పష్టం చేసింది. నిజంగా పేదరికంలో ఉండి, కరెంట్ బిల్లులు కట్టలేని వారికి సహాయం చేయడం సంక్షేమం అవుతుంది. కానీ, సంపన్నులకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడుతుందని కోర్టు అభిప్రాయపడింది. "మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నాం?" అన్న ధర్మాసనం ప్రశ్న ఇక్కడ కీలకం. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టుబడి పెట్టాలి. కానీ, బడ్జెట్‌లో మెజారిటీ వాటా ఉచిత పథకాలకే ఖర్చు చేస్తే, కొత్త పరిశ్రమల స్థాపనకు లేదా మౌలిక వసతులకు నిధులు ఎక్కడి నుండి వస్తాయని కోర్టు ప్రశ్నించింది. ఎన్నికల ముందే ఇటువంటి పథకాలను ఎందుకు ప్రకటిస్తారని కోర్టు ప్రశ్నించడం ద్వారా, రాజకీయ పార్టీలు అధికారం కోసం దేశ ఆర్థిక వ్యవస్థను పణంగా పెడుతున్నాయని పరోక్షంగా హెచ్చరించింది. ఓట్ల వేటలో భాగంగా ఇచ్చే ఈ అశాస్త్రీయ హామీలు చివరకు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. చాలా రాష్ట్రాలు ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్నాయి. సొంత ఆదాయం కంటే ఖర్చు ఎక్కువగా ఉన్నా, రాజకీయ ప్రయోజనాల కోసం ఉచితాల పంపిణీని ఆపడం లేదు. ఇది దీర్ఘకాలంలో దేశ జిడిపి వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారుఉచితంగా వస్తువులను పంపిణీ చేయడం కంటే, ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కొనుగోలు శక్తిని పెంచడంపై దృష్టి సారించాలని కోర్టు సూచించింది. ఈ అంశం కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్త ప్రభావం చూపుతున్నందున, కేంద్ర ప్రభుత్వానికి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత. అయితే, అది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్వహణతో కూడి ఉండాలి. ఉచిత పథకాలు తక్షణ ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, అవి దేశ నిర్మాణానికి పునాదులు కావు. సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ పార్టీలకు ఒక హెచ్చరిక లాంటివి. ఉచితాల సంస్కృతి నుండి బయటపడి, సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఈ తీర్పు స్పష్టం చేస్తోందిప్రభుత్వ నిర్ణయంతో విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వ్యాఖ్యానించింది. దేశంలో ఎలాంటి సంస్కృతిని తీసుకొస్తున్నామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "ఉదయం లేవగానే ఉచిత ఆహారంతో మొదలు పెట్టి. తర్వాత ఫ్రీ సైకిల్, కరెంట్.. ఇప్పుడు మనం నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదు బదిలీ చేసే దశకు చేరుకుంటున్నాం...ఒక్కసారి ఊహించుకోండి" అని అన్నారు. సంక్షేమ వ్యవస్థలో భాగంగా అల్పదాయ వర్గాల వారికి అందజేయడం సమంజసమే.. కానీ, ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పంపిణీ చేస్తే ఎలా" జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "విద్యను పొందలేని పిల్లలకు అందించడం ప్రభుత్వం విధి... కానీ ఇప్పటికీ సంపన్నులు ఉచితాలను ముందుగా వారి జేబుల్లో నింపుకుంటారు.. రాష్ట్రాలు ఈ విధానపరమైన నిర్ణయాలను పునఃసమీక్షించాల్సిన సమయం ఆసన్నమైంది" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. అంతేకాదు, కనీసం ఒక్క త్రైమాసిక ఆదాయాన్ని అభివృద్ధికి తప్పనిసరిగా వినియోగించాలని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. "కొన్నిసార్లు నిజంగా ఆందోళన చెందుతాం.. మిగులు రాష్ట్రమైనప్పటికీ... మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ఖర్చు చేయడం మీ బాధ్యత కాదా? దీనికి బదులుగా ఎన్నికల సమయంలో మీరు ఉచితాలను పంపిణీ చేస్తూనే ఉంటారు... ప్రభుత్వాల ఇటువంటి విధానాల కారణంగా అభివృద్ధికి ఒక్క పైసా కూడా మిగలదు.. ఇదీ మీది మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల సమస్య" అని తమిళనాడు ప్రభుత్వానికి కోర్టు తెలిపింది. కాగా, ఉచితాలు భవిష్యత్తు తరాలకు భరించలేని ఆర్థిక భారాలను సృష్టిస్తుందనే ఆందోళనల నేపథ్యంలో ఇది పరిశీలించాల్సిన చాలా ముఖ్యమైన అంశమని ఈ జనవరిలో సీజేఐ వ్యాఖ్యానించారు. "ఉచిత వైద్యం, విద్య, ప్రజా సంక్షేమ చర్యలు, అది సరే... కానీ సంక్షేమ పథకాలపై ఖర్చు చేయడం కంటే అలాంటి వాటిలో పెద్దగా ఖర్చు చేయకపోవడం పరిశీలించాల్సి అంశమే" అని అన్నారు.

# గూగుల్.. అడ్డంకులు క్లియర్

విజయవాడ ఫిబ్రవరి 20, (

విశాఖపట్నంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య ఒప్పందం చేసుకున్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన భూసేకరణ సమస్యలు ఎదురయ్యాయి.. కొందరు రైతులు కోర్టుకు వెళ్లడంతో ఇబ్బందులు వచ్చాయి. అయితే ప్రభుత్వం రైతులకు పరిహారం పెంచడంతో భూసేకరణ వేగవంతం అయ్యింది. తాజాగా మిగిలిన ఒక్క రైతు కూడా భూసేకరణకు అంగీకారపత్రం ఇచ్చారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయ్యింది. భూసేకరణ సమస్యలన్నీ కొలిక్కి వచ్చాయి.. అవాంతరాలన్నీ దాటుకుని శంకుస్థాపనకు సిద్ధమవుతున్నారు. భూసేకరణకు ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు రైతుల్ని ఒప్పించి పరిహారం కూడా జమ చేశారు. ఈ భూసేకరణ ప్రక్రియలో మిగిలిన ఒక్క రైతు కూడా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దీంతో గూగుల్ డేటా సెంటర్‌కు అడ్డంకులు తొలగిపోయాయి.. అన్నీ కుదిరితే వచ్చే నెలలోనే శంకుస్థాపన చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించి భూసేకరణకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తర్లువాడ రైతుల పేరుతో భూసేకరణపై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఆ తర్వాత ఊహించని విధంగా కొందరు రైతులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఆర్డీవో విచారణ కూడా జరిపారు.




కొంతమంది రైతుల్ని ప్రలోభాలకు గురిచేసినట్లు తేలిందని వార్తలొచ్చాయి. తమకు భూములు ఇస్తే లక్షల్లో ఇస్తామని.. ప్లాట్ డెవలప్‌చేసి ఇస్తామని నమ్మించినట్లు గుర్తించారు. భూములు ఇచ్చేందుకు ఓకే చెబితే చాలు.. చెప్పిన దాంట్లో 50శాతం బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేస్తామంటూ ఆఫర్లు ఇచ్చారు. ఆ వెంటనే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. రైతుల సమస్యలు, భూసేకరణ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత పరిహారాన్ని పెంచారు.. గతంలో రూ.17 లక్షలుగా ఉన్న పరిహారాన్ని.. రూ.40 లక్షలకు పెంచారు. అంతేకాదు 20 సెంట్ల భూమిని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు రికార్డుల్లో లేని శివాయ్ జమేదార్ భూములకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ రైతులకు పరిహారాన్ని ఎకరాకు రూ.10 లక్షలకు పెంచారు. ఇటు ఇంటికో ఉద్యోగం, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఒక షాపు ఇలా హామీలు ఇచ్చారు. 520 మంది రైతులకు బంజరు భూముల అభివృద్ధి పథకం కింద 3సెంట్ల నివాస స్థలాలు ఇస్తామని ప్రకటించారు. ప్రభుత్వం పరిహారం పెంచడంతో పాటుగా మరికొన్ని వరాలు ప్రకటించడంతో రైతులు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఈ భూసేకరణ ప్రక్రియలో ఒకే ఒక్క రైతు మిగిలారు. గణేష్ అనే రైతు మొన్నటి వరకు భూమిని ఇచ్చేందుకు నిరాకరించారు. ఆయన కూడా చివరికి భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును రెండు రోజుల క్రితం కలిసి తన అసైన్డ్ భూమి రూ.1.94 ఎకరాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ అధికారుల్ని కలిసి భూమిని ఇచ్చేందుకు అంగీకార పత్రాలను సమర్పించారు. దీంతో భూసేకరణకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు విశాఖపట్నంలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు అదనపు భూముల్ని ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదనపు భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రైడెన్‌కు 480 ఎకరాలు కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు దానిని 601.40 ఎకరాలకు పెంచారు. రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెయ్యి మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.

# వేకెంట్ ల్యాండ్ పన్ను లో 50 శాతం తగ్గింపు

విజయవాడ ఫిబ్రవరి 20, (

ఏపీ ప్రభుత్వం ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ప్రోత్సహం ఇచ్చేలా వీఎల్‌టీపై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. అసెంబ్లీలో కీలక బిల్లుకు ఆమోదం తెలిపారు. నిర్మాణలకు సంబంధించి ఖాళీ స్థలాలపై విధించే పన్నులో 50శాతం రాయితీ ఇస్తారు. గతంలో నిర్మాణాలకు సంబంధించి ఖాళీ స్థలాలపై వంద శాతం పన్ను విధించేవారు. ఇకపై అనుమతులు పొందిన నాటి నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకూ 50శాతం పన్ను చెల్లిస్తే చాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలు, బిల్డర్లకు తీపికబురు చెప్పింది. భవన నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను 50%కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును ఆమోదించారు. ఈ నిర్ణయంతో ప్రజలు, బిల్డర్లకు ఏటా రూ.30 కోట్ల వరకు లబ్ధి చేకూరుతుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రజలకు భారం కాకూడదని.. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నష్టమైనా.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ వీఎల్‌టీని 50శాతానికి తగ్గింపు అనుమతులు తీసుకున్న తేదీ నుంచి వర్తిస్తుంది. వీఎల్‌టీని 50శాతానికి తగ్గించాలని ప్రజలు, బిల్డర్ల నుంచి రిక్వెస్ట్‌లు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వీఎల్‌టీని 50శాతం తగ్గించాలని 2014-2019 టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించింది.. 2019 ఫిబ్రవరి 24న 50శాతం పన్నును జీవోను కూడా విడుదల చేసింది. కానీ జీవో అమలుకు ఇబ్బందులు రావడంతో గత ప్రభుత్వం పక్కన పెట్టేసింది. మళ్లీ కూటమి ప్రభుత్వం ఇప్పుడు చట్ట సవరణ చేసింది.. త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం వీఎల్‌టీని 50శాతానికి తగ్గించడంతో ప్రజలు, బిల్డర్లకు ప్రతి ఏటా రూ.30కోట్లు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే మున్సిపల్‌శాఖకు ప్రతి ఏటా రూ.60 కోట్లు ఆదాయం వస్తుంది అంటున్నారు. భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్న రోజు నుంచి నిర్మాణం పూర్తి చేసేలోపు వీఎల్‌టీ వసూళ్లు ఇలా ఉన్నాయి. స్థలం విలువపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా కార్పొరేషన్లలో 0.5శాతం, మున్సిపాలిటీల్లో 0.2శాతం చొప్పున వీఎల్‌టీ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని 50శాతానికి తగ్గించారు. అలాగే భవన నిర్మాణానికి అనుమతి తీసుకున్న తర్వాత నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు అంతస్తులైతే మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తులైతే ఆరేళ్లలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆ భవనాలకు మాత్రమే వీఎల్‌టీ తగ్గింపు వర్తిస్తుంది. వీఎల్‌టీ తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యేలు స్వాగతించారు. ప్రజలకు, బిల్డర్లకు ఎంతో లబ్ధి జరుగుతుందంటున్నారు. ప్రస్తుతం వీఎల్‌టీ (భవన నిర్మాణ సమయంలో వసూలు చేస్తున్న ఖాళీ స్థలం పన్ను) 100శాతం వసూలు చేస్తున్నారు.. ఇకపై 50శాతం మాత్రమే వసూలు చేస్తారు. ఈ నిర్ణయంతో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మేలు జరుగుతుంది. అయితే నిర్మాణం పేరు చెప్పి కొందరు సుదీర్ఘకాలం రాయితీ పొందాలనుకునే ప్రమాద ఉంటుంది.. అలాంటి వారికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందంటున్నారు. నిర్మాణాలకు కాలపరిమితి ఉండాలంటున్నారు. ఒకవేళ ఎవరైనా నిర్మాణం మధ్యలో నిలిపివేస్తే రాయితీ రికవరీ చేయాల్సిన అవసరం ఉందుంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలు అనుమతులు లేని లేఅవుట్లపై చర్యలు చేపట్టాలి అన్నారు.

# ఉగాది నాటికి డీఎస్సీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 20,

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే క్షేత్ర స్థాయి నుంచి ఖాళీల వివరాలను సేకరించింది. మొత్తం 3,600 వరకు పోస్టులు ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో ఈ పోస్టులకు మార్చిలో అంటే ఉగాది పండుగ సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని ప్రభుత్వ వర్గాల సమాచారం. ప్రతీయేటా డీఎస్సీ నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ హామీ మేరకు ఈ ఏడాది కూడా డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. గతేడాది ఏప్రిల్ నెలలో మొత్తం 16,347 పోస్టులకు డీఎస్సీ ప్రకటించగా.. వీటిలో 15,941 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. కొన్ని పోస్టులకు రిజర్వేషన్ల అభ్యర్థులు లేకపోవడంతో నిలిచిపోయాయి. అయితే, ఈ ఏడాదికి సంబంధించిన డీఎస్సీని వచ్చే నెలలోనే ఉగాది పండుగ సందర్భంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వం భావిస్తుంది. ఈ ఏడాది డీఎస్సీకి కూడా గత ఏడాది డీఎస్సీ మాదిరిగానే సిలబస్, మార్గదర్శకాలనే అమలు చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే వెబ్‌సైట్‌లో ప్రత్యేక డీఎస్సీ సిలబస్‌ను అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది నిర్వహించే డీఎస్సీలో భాగంగా పోస్టుల భర్తీ నిమిత్తం.. రాష్ట్ర సంక్షేమ శాఖలకు సంబంధించిన స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ల నుంచి అధికారులు సమాచారం తీసుకున్నారు. వీటిల్లో 1200 ఖాళీలు ఉంటాయని, వీటితోపాటు మున్సిపల్, పంచాయతీరాజ్, ప్రభుత్వ పాఠశాలల్లో 1,700 పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 700 వరకు ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ కలిపి మొత్తం 3,600 వరకు పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న టీచర్లకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వీరికి మినిమం టైం స్కేల్ అమలు చేయాలని నిర్ణయించింది.

# ఏపీలో మరో కొత్త రైల్వే స్టేషన్ రెడీ

ఒంగోలు, ఫిబ్రవరి 20,

ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు కూటమి ప్రభుత్వ చొరవతో ఊపందుకుంది. అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమైన ఈ స్టేషన్‌కు ట్రయల్ రన్ జరగనుంది. ఈ నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడి, హైదరాబాద్-తిరుపతి మధ్య ప్రయాణ సమయం తగ్గుతుంది. పదేళ్లుగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్టు పనులు కూటమి ప్రభుత్వం చొరవతో ఊపందుకున్నాయి. ప్రకాశం జిల్లాలో పనులు చకచకా పూర్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ఆ సమస్యలను పరిష్కరించారు. కొత్తూరు దగ్గర రైల్వే స్టేషన్ నిర్మాణం కూడా పూర్తయింది. దీంతో కనిగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. ఈ రైల్వే లైన్ పూర్తయితే ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుంది. ఈ రైల్వే లైన్ నిర్మాణం చాలా వేగంగా ముందుకు సాగుతోంది. అత్యాధునిక సౌకర్యాలతో కనిగిరి వరకు పనులు దాదాపుగా సిద్ధమయ్యాయి. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చి పనులు వేగవంతం చేసింది. కనిగిరి రైల్వే స్టేషన్ ఆధునిక సౌకర్యాలతో సిద్ధమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులు సులభంగా స్టేషన్‌కు చేరుకునేలా ప్రత్యేకంగా సీసీ రోడ్డును నిర్మించారు. స్టేషన్ చుట్టూ విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియాను అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ప్రయాణికులు ఎంతో సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర



సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి. స్టేషన్‌లో హైలెవల్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత కోసం కాప్ సబ్‌టైప్ షెల్టర్లు నిర్మించారు. అవసరమైన చోట్ల నీటి కుళాయిలను కూడా ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సేదతీరేందుకు విశ్రాంతి గది, టికెట్లు బుక్ చేసుకోవడానికి బుకింగ్ కౌంటర్ సిద్ధంగా ఉన్నాయి. స్టేషన్ ముందు భాగంలో పోర్టికో, అందమైన ల్యాండ్‌స్కేపింగ్ కూడా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కనిగిరి రైల్వే స్టేషన్‌కు ట్రయల్ రన్‌గా రైలు రానుందని రైల్వే శాఖ డిప్యూటీ సీఈ తెలిపారు. గత నెలలో కూడా గూడ్స్ రైలు కనిగిరి ప్రాంతానికి వచ్చింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు అవసరమైన సామాగ్రిని తీసుకొని వచ్చింది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ నుంచి బయలుదేరింది. ఇందులో రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఉంది. ఈ సామాగ్రిని కనిగిరి స్టేషన్‌లో దించారు. అక్కడి నుంచి నిర్మాణ స్థలాలకు తరలించారు. ఈ రైలు రాకతో స్థానికుల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైలును చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రైల్వే లైన్ నిర్మాణంఈ ప్రాంత అభివృద్ధికి కీలక ముందడుగు. ఈ లైన్ పూర్తయితే, ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కనిగిరితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. నడికుడి - శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్వే లైన్‌లో భాగంగా ప్రకాశం జిల్లాలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇప్పటికే దర్శి, పొదిలి రైల్వే స్టేషన్‌లు సిద్ధం అయ్యాయి.. కనిగిరి రైల్వే స్టేషన్ పనులు కూడా పూర్తి చేసి ట్రయల్ రన్‌కు సిద్ధమయ్యారు. నడికుడి నుంచి ప్రకాశం జిల్లా వరకు దాదాపు 80 నుంచి 90శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో పనులు చేపట్టనున్నారు. నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుంది. అంతేకాదు ప్రయాణ సమయం, దూరం కూడా తగ్గుతుంది అంటున్నారు

# తమ్ముళ్ల ధిక్కార స్వరం

ఏలూరు, ఫిబ్రవరి 20, (

ఏపీలో టీడీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గాలు చాలానే ఉన్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ గాలిలోనూ గెలిచిన సీట్లు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాల్లో ఉండి కూడా ఒకటి. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఉండి నియోకవర్గంలో టీడీపీ వరుస విజయాలు దక్కించుకోవడమే కాదు. 2004లో తప్ప..ఎప్పుడూ అక్కడ పార్టీ ఓడింది లేదు. క్షత్రియులకు బలమైన సెగ్మెంట్‌గా ఉన్న ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ సైకిల్‌దే హవా. పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పాగా వేసేందుకు వైసీపీ చేయని ప్రయత్నాలు లేవు. గత ఎన్నికల్లో అభ్యర్థిని మార్చి లాస్ట్ మూమెంట్‌లో వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణరాజుకు టీడీపీ సీటు ఇచ్చినా..ప్రజలు సైకిల్ పార్టీకే పట్టం కట్టారు. నియోజకవర్గంలో టీడీపీ నేతల ధిక్కార స్వరం చర్చనీయాంశంగా మారింది. ఏకంగా రఘురామ కృష్ణరాజు తీరుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే కమ్..ఉప సభాపతిగా ఉన్న రఘురామ కృష్ణరాజు వైఖరిని తప్పుబడుతూ..ఒకరిద్దరు టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఆయన ఒంటెత్తు పోకడలకు పోతున్నారని..రఘురామ తీరుతో పార్టీలో ఐక్యత దెబ్బతింటోందని కొందరు లీడర్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారితీశారు. రఘురామ ముందు నుంచి టీడీపీలో పనిచేసిన నేత కాకపోవడంతో ఇక్కడ తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి రాగం ఎత్తుకున్నట్లు చర్చ జరుగుతోంది. వాస్తవానికి గతంలో ఎప్పుడూ టీడీపీలో పని చేయలేదు రఘురామ కృష్ణరాజు. బిజినెస్‌మెన్‌గా వెరీ పాపులర్. ఆ తర్వాత వైసీపీలో, బీజేపీలో తిరిగి వైసీపీలో పనిచేసి 2019లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత కొన్నాళ్లకే వైసీపీ అధిష్టానంతో గిట్టక అసంతృప్తి రాగం వినిపిస్తూ వచ్చారు. జగన్ సర్కార్ హయాంలో ఆయన కేసులు కూడా ఫేస్ చేశారు. ఆ తర్వాత టీడీపీకి దగ్గరవుతూ వచ్చారు. ఫైనల్‌గా 2024కు ముందు రఘురామ కృష్ణరాజు టీడీపీలో చేరారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ ఆశించినా కూటమి పొత్తులో అది బీజేపీకి ఇచ్చారు. దీంతో ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని..టీడీపీ రఘురామ కృష్ణరాజుకు టికెట్ ఇచ్చింది.అయితే వైసీపీ నుంచి వచ్చిన రఘురామ కృష్ణ తన అనుచరులను..గతంలో వైసీపీలో పనిచేసిన నేతలను ప్రోత్సహిస్తూ వారికే పదవులు కట్టబెడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ నుంచి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు కట్టబెడుతూ, పార్టీ కమిటీల్లోనూ ఇతర పార్టీల నేతలకు అవకాశాలు ఇస్తున్నారని..సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదని..టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు అలిగేషన్స్ చేస్తున్నారు. రఘురామను వ్యతిరేకిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తన కొడుకు రాజకీయ అరంగేట్రం కోసం రఘురామ కృష్ణరాజు ఇప్పటినుంచే తన వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని కూడా చెప్తున్నారు. దీంతో ఉండి టీడీపీలో పరిణామాలపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.అయితే ఏ పార్టీలో అయినా ఏ నియోజకవర్గంలో అయినా కొత్త, పాత లొల్లి కామన్. పార్టీ అన్నాక సమస్యలు..పదవుల దగ్గర పేచీ కూడా ఉండనే ఉంటుంది. సీనియర్ లీడర్ల అసంతృప్తి కూడా ఉండనే ఉంటుంది. వాటిన్నింటిని సామరస్యంగా పరిష్కరించుకుంటే నో ప్రాబ్లమ్. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను సాల్వ్ చేసుకోవచ్చు. కానీ కొందరు నేతలు..బహిరంగ విమర్శలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఇలా తెలుగు తమ్ముళ్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తే ప్రత్యర్థులకు అస్త్రాలు అందించినట్లు అవుతుందని అంటున్నారు. అటు ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామ కృష్ణరాజుకు సొంత నియోజకవర్గంలో లీడర్ల నుంచి అసంతృప్తి సెగ తగలడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో ప్రముఖ నేతగా ఉన్న ఆయనపై సొంత పార్టీ నేతలే తిరుగుబావుటా ఎగరవేయడం కలకలం రేపుతోంది. రఘురామ తీరుతో టీడీపీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలు, నాయకులు ఆగమైపోతున్నారని, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలగజేసుకోవాలని కోరుతున్నారు స్థానిక నేతలు.అయితే ఉండి నియోజకవర్గంలో ఎప్పుడూ లేనట్లుగా విభేదాలు రచ్చకెక్కడం..తొలిసారి ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న రఘురామపై ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. అసలు ఈ పరిస్థితికి కారణమేంటి? రఘురామ ఒంటెద్దు పోకడలకు పోతున్నారా? లేక ఎన్నికలకు ముందు టీడీపీలోకి వచ్చిన రఘురామకు టీడీపీ క్యాడర్, లీడర్లతో సరైన సంబంధాలు లేవా? లేక టీడీపీ నేతలకే రఘురామ అంటే గిట్టట్లేదా? అన్నది హాట్ టాపిక్ అవుతోంది. ఉండి నియోజకవర్గంలో పరిస్థితులపై పార్టీ హైకమాండ్ కూడా ఆరా తీసిందన్న వార్తలు కూడా ఆసక్తికరంగా మారాయి. ఇదే సమయంలో గత ప్రభుత్వంలో ఎంపీగా ఉంటూ నిత్యం అసమ్మతి రాగం వినిపించిన రఘురామ ఇప్పుడు అదే పరిస్థితిని ఫేస్ చేస్తుండటం ఇంకా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# మారేది లేదంటున్న కొలికపూడి

విజయవాడ, ఫిబ్రవరి 20



కొలికపూడి తరచూ కాంట్రవర్సీకి కేరాఫ్ అవుతూ..పార్టీకి, క్యాడర్‌కు తలనొప్పిగా మారారన్న చర్చ జరుగుతోంది. వివాదాలే ఆయనను వెతుక్కుంటూ వస్తున్నాయో లేక ఆయనే కాంట్రవర్సీకి తెరలేపుతున్నారో తెలియదు కానీ..ఎమ్మెల్యే కొలికపూడి తీరు ఎప్పుడూ హాట్ టాపిక్ ఉంటోంది. పార్టీ తరఫున బలమైన వాయిస్ వినిపించి..అధికారంలోకి వచ్చాక ఆయనే సమస్యగా మారారన్న టాక్ వినిపిస్తోంది. అధికార పార్టీలో ఉండి..స్వపక్షంలో విపక్షంలా సొంత ఎజెండాతో, తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎప్పుడూ ఏదో ఒక వివాదానికి తెరలేపుతూ తాను చిక్కుల్లో పడటమే కాదు..పార్టీని కూడా ఇరకాటంలో పడేస్తున్నారు.ఎంపీ కేశినేని చిన్నితో వివాదం..వాట్సప్ స్టేటస్‌లతో రచ్చరచ్చ చేశారు. టీడీపీ పెద్దలు పలుసార్లు ఆయనను పిలిచి మాట్లాడారు. అధిష్టానం సీరియస్ కావడంతో అప్పుడప్పుడు సైలెంట్ అవుతున్నారు. తనకేం తెలియదు..ఏ కాంట్రవర్సీతో ఏ సంబంధం లేదన్నట్లుగా బిహేవ్ చేస్తున్నారు. సడెన్‌గా మళ్లీ ఏదో ఒక వాట్సప్ పోస్ట్, స్టేటస్‌తో వార్తల్లో నిలుస్తున్నారు కొలికపూడి.పరోక్షంగా ప్రభుత్వ పనితీరును విమర్శిస్తున్నట్లు వాట్సప్ స్టేటస్ పెట్టిన ఎమ్మెల్యే కొలికపూడి అధిష్టానం నుంచి చీవాట్లు తిన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు పల్లె కన్నీరు పెడుతోంది అంటూ కొలికపూడి పెట్టిన పోస్టు కలకలం రేపింది. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ పాలనను విమర్శించేలా పోస్టులు పెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురయ్యారు ఎమ్మెల్యే.అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజు కొలికపూడిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో మందలించినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయమై సీఎం సీరియస్‌గా ఉన్నారని, ఇకపైనా ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా గుర్తించడం కూడా మానేస్తామంటూ తేల్చి చెప్పారంటూ ప్రచారం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులుకు మంత్రి నారా లోకేశ్ శాసనసభ్యులకు ఇచ్చిన విందులో కొలికపూడి కనిపించారు. దీంతో అధిష్టానంతో ఆయనకు సఖ్యత కుదిరిందనే అభిప్రాయం వ్యక్తమైంది.లేటెస్ట్‌గా కొలికపూడి పెట్టిన పోస్టు మరోసారి చర్చకు దారితీసింది. ఎప్పుడూ విలక్షణంగా పనిచేసే క్రమంలో వివాదాల్లో చిక్కుకుంటున్న ఎమ్మెల్యే కొలికపూడి ఈ సారి అత్యంత జాగ్రత్తగా వాట్సప్ పోస్టు రాశారు. అయితే ఆయన తన వాట్సప్ పోస్టులో వైసీపీ పార్టీ పేరు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారితీసింది.సీఎం చంద్రబాబు డైరెక్షన్స్ ప్రకారం బడ్జెట్‌పై సలహాలు సూచనల కోసం నియోజకవర్గంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని పెట్టాలని భావించిన ఎమ్మెల్యే..ఆ సమావేశానికి వైసీపీతో పాటు ఇతర పార్టీలను ఆహ్వానించారు. మిగతా కూటమి ఎమ్మెల్యేలకు భిన్నంగా కొలికపూడి వ్యవహరించడం చర్చనీయాంశం అయింది. ఈ విషయంపై పార్టీ అధిష్టానం నిలదీస్తే, తనకు రాజకీయంగా అనుభవం లేదని, ఎలా నడుచుకోవాలో మార్గనిర్దేశం చేయాలని సీనియర్లు తనకు సహకరించాలని కొలికపూడి కోరినట్లు వార్తలు వచ్చాయి.అయితే కొలికపూడి సహజ శైలినే ఆయనను కాంట్రవర్సీల్లోకి లాగుతుందన్న చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తనకు టికెట్ దక్కదేమోనన్న అసంతృప్తి ఒకటి అయితే..తన ఎజెండా ప్రకారం పనిచేసుకుంటూ పోవడమే కొలికపూడిని కాంట్రవర్సీల్లో పడేస్తుందని అంటున్నారు. గతంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ, మార్గ దర్శకత్వం అందించిన ఆయన..ఆ తర్వాత ప్రజా ఉద్యమాల్లో పనిచేశారు. అమరావతి రైతుల పక్షాన గళమెత్తి నిత్యం టీవీ డిబేట్లలో కూర్చొని పాపులర్ అయిపోయారు.కానీ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఉన్న పాపులారిటీ పోయేలా బిహేవ్ చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు..పైగా ప్రజా ఉద్యమాల్లో ఉన్నప్పుడు సమస్యలపై ఎలా గళమెత్తినా నడుస్తుంది. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఏ నెగెటివ్ కామెంట్ చేసినా అది ప్రభుత్వానికి, సీఎంకు బ్యాడ్‌నేమ్‌ను తెచ్చి పెడుతుందని అంటున్నారు. అందుకే పబ్లిక్ వాయిస్‌గా సక్సెస్ అయిన కొలికపూడి..పొలిటీషియన్‌గా నిలదొక్కుకోలేకపోతున్నారన్న టాక్ వినిపిస్తుంది.ఏదైనా ఘాటుగా మాట్లాడటం ఆయన స్టైల్. పైగా పార్టీ అంతర్గత సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలను బహిరంగ సభల్లో ప్రస్తావించి..పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా కొలికపూడి వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే లోకేశ్‌తో భేటీ అయి సఖ్యతతో ఉన్నట్లు కనిపించిన కొలికపూడిని..పూర్తిగా దారిలోకి తీసుకురావాలని కోరుతున్నారట తిరువూరు టీడీపీ నేతలు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఔట్‌రైట్‌గా పార్టీ లైన్‌లోకి వస్తారో.? లేక యథావిధిగా తన స్టైల్‌నే ఫాలో అవుతారో వేచి చూడాలి.

# అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్

హైదరాబాద్, ఫిబ్రవరి 20(

కేంద్ర ప్రభుత్వం రూ.18,000 కోట్ల వ్యయంతో దేశంలో తొలి అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్‌ను నిర్మించనుంది. అస్సాం రాష్ట్రంలో గోహ్పూర్ నుంచి నుమాలిగఢ్ వరకు దీన్ని నిర్మిస్తారు. ఈ 4 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ప్రాజెక్ట్‌కు రూ.18,662 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బ్రహ్మపుత్ర నది కింద రోడ్-రైల్ టన్నెల్ నిర్మిస్తారు.ప్రస్తుతం నుమాలిగఢ్ వద్ద నేషనల్ హైవే-715 నుంచి గోహ్పూర్ వద్ద నేషనల్ హైవే-15 వరకు దూరం 240 కిలోమీటర్లుగా ఉంది. ఈ మార్గం నేషనల్ హైవే-52పై సిల్ఘాట్ సమీపంలోని కాలియాభోంబోరా మీదుగా సాగుతుంది. ప్రయాణానికి 6 గంటలు పడుతుంది.

ఈ మార్గం నుమాలిగఢ్, కాజిరంగా నేషనల్ పార్క్, బిస్వనాథ్ పట్టణం మీదుగా వెళ్తుంది.ప్రస్తుతం నుమాలిగఢ్ నుంచి గోహ్పూర్ వరకు దూరం 240 కిలోమీటర్లు. అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్ ప్రాజెక్ట్ పూర్తైతే దూరం 34 కిలోమీటర్లకు తగ్గుతుంది. అంటే మొత్తం తగ్గింపు సుమారు 206 కిలోమీటర్లు ఉంటుంది. ప్రయాణ సమయం కూడా సుమారు 6 గంటల నుంచి 20 నిమిషాలకు తగ్గుతుంది.క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనామిక్ అఫైర్స్ శనివారం 4 లేన్ యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని ఇంజినీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడల్ ద్వారా అభివృద్ధి చేస్తారు.

ఇది భారతదేశంలో తొలి అండర్‌వాటర్ రోడ్-రైల్ టన్నెల్. ప్రపంచంలో రెండోది. ఈ ప్రాజెక్ట్ అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ సహా ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనాన్ని అందిస్తుంది. సరుకు రవాణా సామర్థ్యం పెరుగుతుంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గుతుంది. సామాజిక-ఆర్థిక అభివృద్ధి వేగవంతం అవుతుంది.

ఈ ప్రాజెక్ట్ అస్సాం రాష్ట్రంలోని ప్రధాన ఆర్థిక, సామాజిక, రవాణా కేంద్రాలకు నిరంతర అనుసంధానం అందిస్తుంది. అదనంగా మల్టీ-మోడల్ ఇంటిగ్రేషన్ బలపడుతుంది. 11 ఆర్థిక కేంద్రాలు, 3 సామాజిక కేంద్రాలు, 2 పర్యాటక కేంద్రాలు, 8 లాజిస్టిక్ కేంద్రాలతో అనుసంధానం ఏర్పడుతుంది. 4 ప్రధాన రైల్వే స్టేషన్లు, 2 విమానాశ్రయాలు, 2 ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్‌తో కనెక్టివిటీ మెరుగవుతుంది.ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అంటే దేశ అంతర్గత నదులు, జలమార్గాల ద్వారా జరిగే రవాణా వ్యవస్థ. ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఊతమిస్తుంది. ప్రధాన ఆర్థిక కేంద్రాల మధ్య అనుసంధానం పెరుగుతుంది. వాణిజ్యం, పరిశ్రమ అభివృద్ధికి కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి.

# మేడ్ ఇన్ ఇండియా గ్లాసెస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20

భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగవంతమైన పురోగతి మధ్య, ఒక కొత్త, ఆసక్తికరమైన ఆవిష్కరణ ఉద్భవించింది. ఇటీవల, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.

సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది.




ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ఒక ప్రత్యేకమైన స్మార్ట్ గ్లాసెస్ ధరించి కనిపించారు. సర్వమ్ కేజ్ అని పిలిచే ఈ గ్లాసెస్‌ను భారతీయ స్టార్టప్ సర్వమ్ ఏఐ అభివృద్ధి చేసింది. ఇవి సాధారణ గ్లాసెస్ కాదు, కానీ మానవుడిలా తక్షణమే వినగల, అర్థం చేసుకుని స్పందించగల స్మార్ట్ పరికరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో ఏఐ మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారబోతోందని సూచిస్తుంది.సర్వమ్ కేజ్ అనేది ఏఐ-ఆధారిత స్మార్ట్‌గ్లాస్, దీనిని ధరించినప్పుడు, వినియోగదారునికి వ్యక్తిగత డిజిటల్ అసిస్టెంట్ ఉన్న అనుభవాన్ని అందిస్తుంది. ఈ పరికరం నిజ సమయంలో పనిచేస్తుంది. అంటే మీరు ఏమి చూస్తున్నారో లేదా చెబుతున్నారో అది తక్షణమే అర్థం చేసుకుంటుంది, ప్రతిస్పందిస్తుంది. ఇప్పటివరకు మం మొబైల్ ఫోన్లు లేదా కంప్యూటర్ల ద్వారా ఏఐని ఉపయోగించాము. కానీ ఈ గ్లాసెస్ ఏఐని నేరుగా మన కళ్ళకు తీసుకువస్తున్నాయి. ఇది నిరంతరం స్క్రీన్‌ను చూడవలసిన అవసరాన్ని తొలగిస్తుంది, ఇది మన పనిని చాలా సులభతరం చేస్తుందంటున్నారు నిపుణులు.న్యూఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా ఇండియన్ ఏఐ స్టార్టప్ సర్వమ్ ఏఐ తన రాబోయే స్మార్ట్‌గ్లాసెస్ సర్వమ్ కేజ్ గురించి వివరించారు. కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ ఈ పరికరం ఏఐని నేరుగా రోజువారీ జీవితంలోకి తీసుకురావడానికి రూపొందించినట్లు ఒక టీజర్ వీడియోను విడుదల చేశారు. ఈ స్మార్ట్‌గ్లాసెస్ ధరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను కూడా వేదికపై షేర్ చేశారు. కంపెనీ ప్రకారం, ప్రధానమంత్రి మొదట వాటిని ప్రయత్నించారు.సర్వమ్ కేజ్‌అతిపెద్ద బలం దాని స్మార్ట్ ఫీచర్లలో ఉంది. ఇవి సాధారణ గాడ్జెట్‌ల నుండి వేరు చేస్తాయి. ఇది మీ ముందు ఉన్న దాన్ని చూడగల చిన్న కెమెరాను కలిగి ఉంటుంది. ఇది రికార్డ్ చేయడమే కాకుండా, ఏఐతో అర్థం చేసుకుని ప్రతిస్పందిస్తుంది. మీరు ఏదైనా అడిగితే, ఈ గ్లాసెస్ తక్షణమే సమాచారాన్ని అందించగలవు. మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది పూర్తిగా వాయిస్ ద్వారా పని చేస్తుంది. మీరు ఏ బటన్లను నొక్కాల్సిన అవసరం లేదు. ఇది మీరు చెప్పేది అర్థం చేసుకుంటుంది. దానికి అనుగుణంగా స్పందిస్తుంది. ఇది ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానం అంతగా తెలియని వారికి ఉపయోగించడం చాలా సులభం చేస్తుంది.మరో ముఖ్యమైన లక్షణం రియల్-టైమ్ ప్రతిస్పందన. దీని అర్థం మీరు ఏ ప్రశ్నకైనా తక్షణ ప్రతిస్పందనను పొందుతారు. మీరు దిశలను అడిగినా లేదా సమాచారం అవసరమైనా, ప్రతిదీ ఆలస్యం లేకుండా సహాయపడుతుంది. అదనంగా, ఈ గ్లాసెస్ ఫోటోలు, వీడియోలను కూడా రికార్డ్ చేయగలవు. మీరు మీ ఫోన్‌ను బయటకు తీయవలసిన అవసరం లేదు. మీరు చూస్తున్న వాటిని నేరుగా రికార్డ్ చేయవచ్చు. ఈ ఫీచర్ ముఖ్యంగా ప్రయాణించే లేదా కంటెంట్‌ను సృష్టించే వారికి ఉపయోగపడుతుంది.మరో ప్రత్యేక లక్షణం ఏమిటంటే దీనికి స్క్రీన్ అవసరం లేదు. ఇది ఆడియో ద్వారా సమాచారాన్ని అందిస్తుంది, మీ దృష్టిని, మీ పరిసరాలను కేంద్రీకరించి ఉంచుతుంది. ముఖ్యంగా, ఈ పరికరం భారతీయ భాషల కోసం కూడా అభివృద్ధి చేయడం జరుగుతోంది. దీని అర్థం ఇది హిందీ సహా ఇతర భాషలలో పనిచేయగలదు. ఇది భారత్ వంటి దేశానికి చాలా ముఖ్యమైనది.భారత్ మండపంలో జరిగిన ఇండియా ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ స్మార్ట్ గ్లాసెస్ ధరించి వాటి గురించి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి మోదీ కొత్త టెక్నాలజీని ఉపయోగించినప్పుడు, అది దాని ప్రాముఖ్యతను ప్రదర్శించింది. భారతదేశంలో అభివృద్ధి చేసిన టెక్నాలజీలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, స్వావలంబన కోసం కృషి చేస్తోందని ఇది సూచిస్తుంది. సర్వం ఏఐ వ్యవస్థాపకుడు దీనిని ఒక పెద్ద వి జ య ్ ం ం ౧ ా అభివర్ణించారు.సర్వమ్ ఈ స్మార్ట్ గ్లాసెస్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా, అనేక రంగాలలో కూడా పనిచేస్తోంది. ఈ కంపెనీ భారతీయ భాషల కోసం స్పీచ్ మోడల్‌లను అభివృద్ధి చేస్తోంది. అదనంగా, ఇది డాక్యుమెంట్లను డిజిటలైజ్ చేయడంలో సహాయపడే సర్వమ్ అక్షర్, వివిధ భాషలలో కంటెంట్‌ను సృష్టించడంలో సహాయపడే సర్వమ్ స్టూడియో వంటి ఇతర ఉత్పత్తులను అభివృద్ధి చేసింది. సారస్ అనే స్పీచ్ మోడల్ కూడా అభివృద్ధి చేయడం జరిగింది. ఇది స్వరాలను బాగా గుర్తించగలదు. ఇవన్నీ భారతదేశం కోసం ప్రత్యేకంగా దాని ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.భారత ప్రభుత్వం ఏఐని ప్రోత్సహించడానికి మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ కింద వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెడుతున్నారు. దేశంలో ఏఐ పరిశోధనను బలోపేతం చేయడం, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, కొత్త టెక్నాలజీలను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఈ మిషన్ కింద, భారతీయ భాషా ఆధారిత ఏఐ నమూనాలను అభివృద్ధి చేయడానికి అనేక బృందాలను ఎంపిక చేశారు. పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడానికి వేలాది ఉఖజలు కూడా అందుబాటులో ఉంచారు. సర్వం కేజ్ వంటి ఉత్పత్తులను ఈ మిషన్‌లో భాగంగా పరిగణించవచ్చు, భారతదేశం ఇప్పుడు ఏఐ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఇది నిరూపిస్తుంది.సర్వం కేజ్ లాంటి స్మార్ట్ గ్లాసెస్ భవిష్యత్తులో మన జీవితాలను గణనీయంగా మార్చగలవని నిపుణులు భావిస్తున్నారు. ఈ సాంకేతికత ప్రజల పనిని సులభతరం చేస్తుంది. సమయాన్ని ఆదా చేస్తుంది. విద్యలో, విద్యార్థులు దీనిని నేర్చుకోవడానికి ఉపయోగించవచ్చు. ఆరోగ్య సంరక్షణలో, వైద్యులు రోగి సమాచారాన్ని తక్షణమే యాక్సెస్ చేయగలరు. వ్యాపారంలో, ఇది ప్రజలు వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా, ఈ సాంకేతికత డిజిటల్, వాస్తవ ప్రపంచానికి మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి మనకు ఇకపై ప్రత్యేక పరికరం అవసరం లేదు, బదులుగా, అదే పరికరం అన్ని సమయాల్లో మనతో ఉంటుంది.

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు, ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఫిబ్రవరి 20: కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వైఖరిపై కాంగ్రెస్ పార్టీ నిప్పులు చెరిగింది.

అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే, ఒక "ఆకు రౌడీ"లా వ్యవహరిస్తూ ప్రజల మధ్య కులమతాల చిచ్చు పెడుతున్నారని ధ్వజమెత్తింది.

పాల్వంచ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

సొంత నిధులు ఏవి? కామారెడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశావు! ఎన్నికల సమయంలో 150 కోట్ల సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన వెంకటరమణారెడ్డి, నేడు ప్రజలను నిలువునా మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు

"నూతనంగా ఏర్పడిన పాల్వంచ మండలానికి 9 కోట్లు ఇస్తానన్న వాగ్దానం ఏమైంది?

నీ సొంత అజెండా ఎక్కడ పోయింది?" అని నిలదీశారు.కనీసం మండల కేంద్రంలో అధికారులకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఆ సమస్యలను గాలికి వదిలేసి కేవలం ప్రోటోకాల్ రగడ చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు.

షబ్బీర్ అలీపై విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఎమ్మెల్యే ఒక సైకోలా ప్రవర్తిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

"మా నాయకుడికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక అవాకులు చెవాకులు పేలుతున్నావు. భాష మార్చుకో.. లేకపోతే ప్రజలే నీకు బుద్ధి చెప్తారు. నువ్వు మా నాయకుడికి గౌరవం ఇవ్వనప్పుడు, నిన్ను ఎమ్మెల్యేగా గుర్తించాల్సిన అవసరం మాకు లేదు."

హెచ్చరిక: గ్రామాలలోకి వస్తే అడ్డుకుంటాం! ఎమ్మెల్యే తన తీరు మార్చుకోకపోతే నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరగనివ్వకుండా ప్రత్యక్ష దాడికి దిగుతామని నాయకులు హెచ్చరించారు.

"దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడు, అంతే కానీ కులమతాలను అడ్డుపెట్టుకొని యువతను పక్కదారి పట్టించకు. చేతకాకపోతే రాజీనామా చేసి ఇంట్లో పడుకో" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు బాశెట్టి నాగరాజు,కొయ్యల జ్యోతి భూమయ్య జగడం లలిత నర్సింలు, ఏ. లత అంజయ్య, ఉపసర్పంచ్ రాకేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంగయ్య, నర్సింలు, రాజు,తిరుపతి, మజార్,నరేష్,కార్యకర్తలు నిఖిల్, శ్రీకాంత్, ప్రేమ్, నవీన్, సత్యం రాజు, దేవరాజు, శ్రీకాంత్, లక్ష్మణ్, నారాగౌడ్, చంద్రం, సత్యం రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువతిపై సుత్తితో దాడి చేసిన యువకుడు -స్థానికులు పట్టుకొని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి

సూర్యాపేట(భారత్ శక్తి జిల్లా ప్రతినిధి)ఫిబ్రవరి 20:



సూర్యాపేట పట్టణంలో ప్రేమ ఉన్మాది రెచ్చిపోయాడు. ప్రియురాలు కొద్దిరోజులుగా తనను దూరం పెడుతుందని ఏకంగా ఆమెపై సుత్తితో దాడి చేశాడు. జిల్లా కేంద్రంలో అందరినీ కలిచి వేసిన ఈ సంఘటన గురువారం మధ్యాహ్నం స్నేహ నగర్ లో చోటుచేసుకుంది.వివరాలలోకి వెళ్తే అలుగునూరు గ్రామానికి చెందిన యువతి లింగంపల్లి గ్రామానికి చెందిన యువకుడు ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకుందాం అనుకున్నారు. కానీ వీరి తల్లిదండ్రులు వీరి పెళ్లికి నిరాకరించినట్టు తెలిసింది. ఈ విషయమై చాలాసార్లు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడినట్లు సమాచారం. అప్పటినుంచి యువతి తనను పట్టించుకోకుండా పక్కన పెడుతున్నట్టు అనిపించడంతో తాను ఈ దాడికి పాల్పడినట్లు యువకుడు చెబుతున్నాడని స్థానికులు అంటున్నారు. యువతి ఉంటున్న నివాసాన్ని తెలుసుకొని ఆమెపై దాడి చేసినట్లు స్థానికులు తెలిపిన వివరాల లో స్పష్టంగా తెలుస్తుంది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన యువతిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది.

# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి20:



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. కలెక్టర్ పుల్కల్ మండలం గొంగ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు సింగూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.గొంగ్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు, పాఠశాల ఆవరణ, తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు.

పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రోజువారీ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా, స్నాక్స్ అందిస్తున్నారా అని ప్రశ్నించగా, విద్యార్థులు తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, స్నాక్స్ ఇస్తున్నారని తెలిపారు.పరీక్షలుసమీపిస్తున్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హితవు పలికారు.పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, శుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సింగూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను పలకరించి పాఠ్యాంశాల పురోగతిపై ప్రశ్నించారు. సిలబస్ పూర్తిచేసి, పునరావృతం ద్వారా మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల" పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ బలోపేతానికి డీలర్లకు డిప్లమో శిక్షణ ప్రారంభం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20:



వ్యవసాయ రంగంలో డీలర్ల సామర్థ్యవృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న "డిప్లమో ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్" కార్యక్రమం పిడి, ఆత్మ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యవసాయ శాఖలో ఏఈవోలు, ఏవోలు వంటి సిబ్బంది ఉన్నప్పటికీ ప్రతి రైతు వరకు సమగ్ర అవగాహన చేరడానికి పారా ఎక్స్టెన్షన్ పర్సనల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇన్‌పుట్ డీలర్లు వ్యవసాయ రంగంలో కీలక సలహాదారులుగా వ్యవహరించగలరని, ఈ డిప్లమో కార్యక్రమం ద్వారా వారి పరిజ్ఞానం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.కార్యక్రమానికి స్వచ్ఛందంగా నమోదు చేసుకుని ముందుకు వచ్చిన డీలర్లను అభినందిస్తూ, 48 సెషన్లలో ట్రైనర్లు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అన్ని సెషన్లను క్రమంగా హాజరై, వినడంతో పాటు పరస్పర చర్చల ద్వారా మరింత జ్ఞానం సంపాదించుకోవాలని సూచించారు.రైతులకు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడం, నానో వ్యవసాయ సాంకేతికతలను విస్తరించడం, కొత్త వంగడాలు, కొత్త పంట రకాలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలపై సరైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రైతులు తమ సందేహాల నివృత్తి కోసం ముందుగా డీలర్లను సంప్రదిస్తారని, అందువల్ల ముందస్తు పరిజ్ఞానం కలిగి ఉండటం ద్వారా రైతులకు సముచిత సలహాలు, సూచనలు ఇవ్వగలరని అన్నారు. తద్వారా లాభదాయక పంటల సాగు వైపు రైతులను దారితీసే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, డీలర్లు, ట్రైనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతీ శిశుమందిర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా ఫిబ్రవరి 20( భారత శక్తి) :

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో హిందూ సామ్రాజ్య స్థాపకుడు, మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ని పురస్కరించుకొని పాఠశాల లో జయంతి వేడుకలు నిర్వహించారు.ఆచార్యులు విద్యార్థులు శివాజీ మహరాజ్ ప్రతిమకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహరాజ్ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం తన ప్రాణాలను అర్పించి ఎంతో మందికి స్ఫూర్తి దాయకం గా నిలిచి యుద్ధం లో శత్రువులను చీల్చి చెండాడి మట్టి కరిపించిన తీరును వివరించారు. ఛత్రపతి శివాజీ యొక్క గొప్పతనాన్ని,ధైర్య సాహసాలను, హిందుత్వ నిష్టను మనమంతా ఆదర్శంగా తీసుకొని భారతీయ విలువలను పెంపొందించు కోవాలనీ అన్నారు.ఆచార్యులు ఉషారాణి, భారతి,సుజాత,మంజుల,శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మీడియా నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ:ప్రత్యేక కమీషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (భారత శక్తి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ +ూ ఎం నం. 252 ప్రకారం రాష్ట్రంలోని అర్హులైన వారికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార ు ప్రజా సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీమతి సి. హెచ్. ప్రియాంక తెలిపారు.

ఈ నెల 9వ తేదీ నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీలాన్స్ మరియు అనుభవజ్ఞులైన జర్నలిస్టులు ప్రత్యేక పోర్టల్ ఱజూతీ.వశ్రీఖఅస్త్రుఱఖ.ప్తశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు.

దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ రోలింగ్ ప్రాతిపదికన కొనసాగుతుంది.

?దరఖాస్తు చేసుకునేటప్పుడు ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే, లిదరఖాస్తుదారులు కార్యాలయ వేళల్లో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు) 9154170881 నంబర్‌లో మీడియా రిలేషన్స్ వింగ్‌ను సంప్రదించవచ్చు .అని కమీషనర్ తెలిపారు.

# భారత నావికా దళంలో అగ్నివీర్ ఉద్యోగాల దరఖాస్తులకు అవకాశం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 20(భారత శక్తి) :దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికా దళంలో చేరేందుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ – 2026 కింద, పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందన్నారు. కావున అర్హులైన యువత ఎటువంటి ఆన్ లైన్ దరఖాస్తుల చేసుకోకుండానే, నేరుగా ఈ రిక్యూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చు అని అన్నారు. ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనే వారు, అన్ని ధృవీకరణ, విద్యార్హత పత్రాల ఒరిజినల్ కాపీలతో పాటు, ఆరు సెట్ల జిరాక్స్ కాపీలు, పది పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకెళ్లాలి అని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో మహిళా అభ్యర్థులకు మార్చి తొమ్మిదో తేదీన, అలాగే.. పదిహేనో తేదీన పురుష అభ్యర్థులకు ఎంపిక నిర్వహిస్తారు అని వివరించారు. అర్హతలు, మరిన్ని స్పష్టమైన వివరాలకై అధికారిక వెబ్‌సైట్ హ్ట్రజూం:// ఖస్త్రఅఱజూఫ్ట్రజుఖఎబ.ఎుఖఎ.ఱఅ ను సందర్శించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (భారత శక్తి)నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అటవీ కమిటీ (ఖాజ) సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. మెరుగైన రోడ్లు, రవాణా సౌకర్యాల ద్వారా మండల, జిల్లా కేంద్రాలకు కనెక్టివిటీ పెరిగి, అటవీ ప్రాంత ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన శాఖాపరమైన అనుమతులను వీలైనంత త్వరగా మంజూరు చేయాలని సంబంధిత అటవీ అధికారులకు సూచించారు. రవాణా, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్‌లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు : డాక్టర్ సురేష్ అల్లాడి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (భారత శక్తి) ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ సురేష్ అల్లాడి సూచించారు. నిర్మల్‌లోని అల్లాడి మైండ్ క్లినిక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సరైన పద్ధతిలో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆయన ఇచ్చిన ముఖ్య సూచనలు ఇవి:

– గంటకొకసారి 5 నిమిషాల విరామం: నిరంతరం చదవకుండా ప్రతి గంటకు 5 నిమిషాల బ్రేక్ తీసుకోవడం వల్ల చదివిన విషయం మెదడులో బాగా నిలుస్తుంది.

– తగినంత నీరు తాగడం: శరీరంలో నీటి శాతం తగ్గితే మెదడు అలసటకు గురవుతుంది. అందుకే చదివేటప్పుడు మధ్య మధ్యలో ఒక గ్లాసు నీరు తాగడం తప్పనిసరి.

– 5 నిమిషాల శ్వాస వ్యాయామం: 4 సెకన్లు శ్వాస తీసుకుని, 4 సెకన్లు ఊపిరి బిగబట్టి, 4 సెకన్లు శ్వాస వదలడం చేయడం ద్వారా మెదడు ఉత్తేజభరితం అవుతుంది, ఆందోళన తగ్గుతుంది.

– 3 నిమిషాల స్పాట్ జాగింగ్: తేలికపాటి నడక లేదా స్పాట్ జాగింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని భాగాలకు రక్తప్రసరణ మెరుగుపడుతుంది.

– 100 నుండి 1 వరకు వెనక్కి లెక్కించడం: ప్రశాంతంగా కూర్చొని 100 నుండి 1 వరకు లెక్కించడం ద్వారా మెదడుకు రిలాక్సేషన్ లభిస్తుంది, దృష్టి కేంద్రీకరణ పెరుగుతుంది.

డాక్టర్ సురేష్ అల్లాడి తెలిపారు. పరీక్షల సమయంలో ఒత్తిడి సహజమే అయినప్పటికీ, సరైన విశ్రాంతి, నీటి సేవనం, శ్వాస వ్యాయామం వంటి చిన్న అలవాట్లు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

# సంతోషి మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

## -మున్సిపల్ చైర్ పర్సన్- మొరిశెట్టి నివేదిత లక్ష్యాది

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఫిబ్రవరి 20:

సంతోషి మాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాధి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. సంతోషిమాత దేవాలయ అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది. అంతకుముందు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు



నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం,తాళ్లపల్లి రామయ్య కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి బాలచంద్రుడు, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి, శివ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలుసంతోషిమాత దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,48 వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలుగు భాష గొప్పతనం



తెలుగు అంటే ఒక వెలుగు
అమ్మ భాష తెలుగుభాష
కమ్మనైన భాష తెలుగు
అమ్మ నేర్పిన అమ్మ భాష తెలుగు!!
తీయనైన భాష తెలుగు భాష
అమ్మ ఒడిలోన పలికే తెలుగు భాష
తెలుగు భాష పాటల ఊట
సకల కళలకు పూదోట తెలుగు భాష!!
నలుగురు మెచ్చే నా తెలుగు భాష
బహు చక్కనైన నా తెలుగు భాష
అందరినీ ఒక్కటి చేసే నా తెలుగు భాష
ఆత్మగండ్ల భాష నా తెలుగు!!
స్వచ్ఛమైన తెలుగు భాష
అందమైన మన తెలుగు భాష
సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం తెలుగు భాష
అందమైన ప్రపంచంలో అందమైన భాష తెలుగు!!

అమృతం లాంటి అమ్మ భాష తెలుగు
ఆనందాన్ని ఇచ్చే తెలుగు భాష
ఆత్మ బంధువు లాంటి భాష తెలుగు
వెన్నెల లాంటి వెలుగునిచ్చే తెలుగు భాష
అవని లో అమ్మ భాష గొప్పది!!
అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా

రచన
దేవులపల్లి రమేశ్,
కలం :వామిక శ్రీ
నంగునూర్, సిద్దిపేట
9963701294.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఫిబ్రవరి 20: ఆయిల్ ఫాం ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగ కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంనకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి



తుమ్మల నాగేశ్వరరావుకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర. అనంతరం ఆయిల్ ఫాం మొక్కలు నాటారు.

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి:

**-ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి.**

**-రైతులు ఈ పంటల సాగు తో లాభాలు పొంది ఆనందంగా జీవించాలి.**

**-పచ్చని పొలాలతో కళకళలాడాలి : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఫిబ్రవరి 20: పాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా , శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు.

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్ఎమ్ఈఓ-ఓపి) పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.

ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల (ఎమ్ టి) నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్ఎమ్ఈఓ-ఓపి) పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ ఎన్ఎమ్ఈఓ-ఓపి (హెచ్ యుఎల్) కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం -- 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది.

వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎన్ఎమ్ఈఓ-ఓపి పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించ బడుతుంది. మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి.

హెచ్ యుఎల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, ఎన్ఎమ్ఈఓ-ఓపి పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/- ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్తమం. ఉదజని సూచిక (పిహెచ్) 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు.




ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు -- ఆయిల్ పామ్ (ఎన్ఎమ్ఈఓ-ఓపి) పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న హిందుస్తాన్ యునిలివర్ లిమిటెడ్ రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఆయిల్ ఫాంపై రైతులు మాట్లాడుతూ, తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఎమ్మార్వో, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ లో మెరిసిన బీసి గురుకుల ఎంజేపీ విద్యార్థులు

## అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ బి. స్రవంతి

పటాన్ చెరు,ఫిబ్రవరి 20(భారత శక్తి): పటాన్ చెరు మండలంలోని చిన్న కంచర్లలో ఉన్నా బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ కు దీటుగా జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించారు. జేఈఈ మెయిన్స్ లో ఎచ్.సాయి ప్రణీత్,( 80.95%) జె. దేనిష్ కార్తీక్,(79.42%)డి. కార్తీక్ (76.66% )2026 జేఈఈ మెయిన్స్ లో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఎంజేపీ



గురుకుల ప్రిన్సిపాల్ బి. స్రవంతి, మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీలకు దీటుగా నిష్ణాతులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన జరుగుతుందని విద్యార్థుల నిరంతర శ్రమ వల్ల ఇది సాధ్యమైంది అని తెలిపారు. విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరంలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడు పుస్తకాలు, విద్యా పరంగా ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏటీపీ రేఖాలక్ష్మి, అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన నల్లెల్ల కుటుంబం

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (భారత శక్తి): మర్యాదపూర్వకంగా మంత్రి సీతక్కను కలిసిన నల్లెల్ల కుటుంబం. మాజీ డిసిసి అధ్యక్షుడు దివంగత నల్లెల్ల కుమారస్వామి కోడలు ఇటీవల ములుగు మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి 8వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన నల్లల్ల స్వాతి-భరత్ కుమార్ లతో దివంగత నల్లెల్ల కుమారస్వామి కుటుంబం హైదరాబాదులోని ప్రజా భవన్ లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) నుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# పరిశ్రమల్లో భద్రతా చర్యలను పటిష్టం చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైఎస్ఆర్ కడప,ఫిబ్రవరి 20(భారత శక్తి) :పరిశ్రమలల్లో ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిమాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కల్పించేందుకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల లోపలే కాకుండా పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మరింత భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.ఆన్ సైట్ కాకుండా ఆఫ్ సైట్ లో అలారం సిస్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీ లో పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందులో భాగంగా జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో భద్రత చర్యలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందనన్నారు. పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రతఎమర్జెన్సీ కల్పించేందుకు, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ఆయా కంపెనీల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు సమన్వయంతో తరచుగా మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మికుల్లో, ప్రజల్లో ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన పెంపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ చిన్నారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఏపీఎస్ పిడీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పిసిఎల్, ఫైర్ శాఖ, సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి.. సదా నేను అండగా ఉంటా

**– తనను కలిసిన సంగారెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గంతో కలెక్టర్ పి.ప్రావీణ్య హామీ**

**– టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి కలెక్టర్ ను కలిసిన సంగారెడ్డి నూతన పాలకవర్గ సభ్యులు**

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20 :

నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఈరోజు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్ కు వివరించారు. టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు. మెరుగైన పారిశుద్ధం, ఇంటింటికి స్వచమైన తాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ళు వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హఫీజ్,

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోశ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం ఝాన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని కొనసాగించాలి: రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజాద్ పాషా

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (భారత శక్తి): పత్తి పంట సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని ములుగు జిల్లా రైతు కూలి సంఘం కార్యదర్శి ఎండి అంజాద్ పాష డిమాండ్ చేశారు.




తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కేంద్రంలో ములుగు మండల కమిటీ ఉపాధ్యక్షుడు బానోతు నారాయణసింగ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా హాజరై మాట్లాడుతూ... ములుగు జిల్లాలో సుమారు 35 వేల ఎకరాలలో పత్తి పంట సాగు అయిందన్నారు. ప్రతి పంట మార్చి మొదటి వారం వరకు పూర్తిగా చేతికి అచ్చే అవకాశం ఉందన్నారు. ములుగు జిల్లాలో సీసీఐ పత్తి పంట కొనుగోలు కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రం లేనిచో ములుగు జిల్లా రైతాంగం మద్దతు ధర రాక నష్టపోయే అవకాశం ఉందన్నారు. ములుగు జిల్లా అధికారులు చొరవతో సీసీఐ కేంద్రాన్ని మార్చి మొదటి వారం వరకు కొనసాగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వాంకుడదు వెంకట్రాం. రమేష్ శ్యాంసుందర్ ఐలయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.??

# విజయవంతంగా ముగిసిన జాతీయ సదస్సు

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20:

'డిజైన్ ద్వారా నాణ్యత (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదులో నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఔషధ ఆవిష్కరణ, సూత్రీకరణ అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క బహుళ దశలలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), అధునాతన గణాంక సాధనాల వినియోగాలపై మార్గనిర్దేశనం చేశారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన చర్చలు, జ్ఞాన మార్పిడి కోసం ఈ వేదిక తోడ్పడింది.న్యూహీట్ ఫార్మా టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు కీలకోపన్యాసం చేశారు. దీని తరువాత సౌరభ్ గుప్తా, 'క్యూబీడీ: ఫార్మా అభివృద్ధిలో ప్రమాద అంచనా, ప్రయోగాల రూపకల్పన, ఫార్మా అభివృద్ధిలో జీవితచక్ర నిర్వహణ'పై ప్రసంగించారు. 'ఔషధ అభివృద్ధి కోసం క్యూబీడీలో డీవోఈ ఒక ప్రధాన సాధనం' అనే అంశంపై ఏజీఎస్ ఫార్మా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ సమంత ఉపన్యసించారు. సదస్సు సారాంశాలతో రూపొందించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఆ తరువాత ఆకర్షణీయమైన గోడ పత్రికల ప్రదర్శనను నిర్వహించారు.సదస్సు నిర్వాహకురాలు డాక్టర్ పూజా మిట్టల్ స్వాగత ప్రసంగం చేయగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించి, దానిని



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ శ్రీకాంత్ గటాడి పాటతో ఆరంభమైన సదస్సు, డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఆవిష్కరణ, నాణ్యతతో నడిచే ఔషధ పరిశోధన, పరిశ్రమ–విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతను ఈ జాతీయ సదస్సు పునరుద్ఘాటించింది.


# హామీల అమలు కోరుతూ టీజీఎస్ఆర్టీసీ జేఏసీ "చలో సెక్రటేరియట్" పిలుపు వేములవాడ డిపో నుంచే ఉద్యమ శంఖారావం,24న భారీ తరలివెళ్తాం.

వేములవాడ, ఫిబ్రవరి 20 (భారత శక్తి): (టీజీఎస్ఆర్టీసీ) జేఏసీ ఆధ్వర్యంలో "చలో సెక్రటేరియట్" గోడపత్రికను శుక్రవారం వేములవాడ డిపోలో ఘనంగా విడుదల చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మహా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణ వెంటనే అమలు చేయడం, యూనియన్ల పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతున్నామని, వేములవాడ డిపోకు చెందిన కార్మిక సోదర సోదరీమణులు 24వ తేదీన భారీ సంఖ్యలో సెక్రటేరియట్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా పోరాడితేనే న్యాయం




సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి. కాళిదాస్, జి.పి. సింగ్, శ్రీకాంత్, కేసర రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పరిశుభ్రత పనులలో అధికారుల నిర్లక్ష్యం – మండిపడుతున్న స్థానికులు




ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (భారత శక్తి): మేడారం పరిశుభ్రత పనులలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే జాతర ముగిసిన తర్వాత ఆ ప్రాంతమంతా పరిశుభ్రత పనులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. అమ్మవారికి భక్తులు ఎత్తు బంగారం (బెల్లం) మొక్కుబడిగా చెల్లించడం ఆనవాయితీ దీంతో గద్దెల ప్రాంతం వద్ద గుట్టలు గుట్టలుగా బెల్లం పేరుకుపోవడంతో ఈగలు దోమలు చేరుకొని దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు మండిపడుతున్నారు. పవిత్రమైన గద్దెల వద్ద ఉన్న మైదాన ప్రాంతమంతా ప్లాస్టిక్ తో పాటు చెత్తాచెదారం పేరుకుపోయింది. జాతరలో ప్లాస్టిక్ నిషేదిస్తామని అధికారులు చెప్పిన మాట ఇట్టి మాటలే అయ్యాయి ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం చేయకుండా మేడారం ప్రాంతమంతా పరిశుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# డిప్ బ్రెయిన్ స్టిములేషన్ ( డీ బి ఎస్ ) చికిత్స కోసం అత్యాధునిక పరికరాలతో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్ సిద్ధం

**– యశోద హాస్పిటల్ డాక్టర్ రాజేష్ అలుగు**




సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 20:

సంగారెడ్డి ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, పార్కినాన్స్ వ్యాధి గురించి వివరించారు. పిడిఎంఆర్సి, కేసులను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.చికిత్స అనంతరం కోలుకున్న పార్కింగ్ సెంటర్ రోగుల వీడియోలను ప్రదర్శిస్తూ సరియైన సమయంలో సరైన వైద్యం తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమని డాక్టర్ రాజేష్ అలుగు తెలిపారు.పార్కిన్సన్ వ్యాధి పరిస్థితి, అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సలు గురించి ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత అవసరం అన్నారు. మందులు శాస్త్ర చికిత్స లేదా (డీ బి ఎస్) వంటి ఆధునిక చికిత్స విధానాల ద్వారా తగిన శ్రద్ధ తీసుకుంటే పార్కింగ్ తో బాధపడుతున్న వారు మెరుగైన సంతృప్తికరమైన జీవితం గడపగలరని డాక్టర్ రాజేష్ అలుగు పేర్కొన్నారు.

# లోకల్ కాంట్రాక్టర్లకే వర్కుల ప్రాధాన్యత ఇవ్వాలి: కాంట్రాక్టర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

మణుగూరు, ఫిబ్రవరి 20 (భారతశక్తి):



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిటిపిఎస్)లో పనిచేస్తున్న లోకల్ కాంట్రాక్టర్లకే వర్కుల ప్రాధాన్యత ఇవ్వాలని బిటిపిఎస్ లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. శుక్రవారం మణుగూరులో బిటిపిఎస్ లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు వివరిస్తూ.. గత 12 ఏళ్లుగా ప్లాంటు నిర్మాణ సమయం నుండి స్థానిక కాంట్రాక్టర్లు ఎంతో శ్రమించి స్కిల్డ్, అన్-స్కిల్డ్ పనులు చేస్తూ స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. అయితే, ఇటీవల కాలంలో స్థానికేతర కాంట్రాక్టర్ల జోక్యం పెరగడం వల్ల స్థానిక కాంట్రాక్టర్లు, కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల విన్నపాన్ని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, స్థానికులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. బిటిపిఎస్ ప్లాంటులో స్కిల్డ్, అన్-స్కిల్డ్ పనుల్లో స్థానిక కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత ఇచ్చేలా తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. స్థానిక యువతకు, కార్మికులకు అన్యాయం జరగనివ్వనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిటిపిఎస్ లోకల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తప్పుడు కుల ధృవీకరణ పత్రంతో సర్పంచిగా గెలిచిన మౌనిక పై ఎస్సీ ఎస్టి కమిషన్ కు ఫిర్యాదు.

## -సహకరించిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని మాదిగ జాగృతి నాయకులు ఫిర్యాదు.

రేగొండ,ఫిబ్రవరి 20 ( భారత శక్తి ) భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి సర్పంచి ఎన్నికల్లో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో సర్పంచ్ గా గెలిచిన వారణాసి మౌనిక పై చర్యలు చేపట్టి సహకరించి ఎస్సీ సర్టిఫికెట్ ఇచ్చిన రేగొండ తహసిల్దార్ పై చర్యలు కోరుతూ జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కలిసి విన్నవించిన రేగొండ మాదిగ జాగృతి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. భూపాలపల్లి జిల్లాకు చెందిన మాదిగ కులానికి చెందిన వారిమి

రేగొండ గ్రామానికి చెందిన వానరాసి మౌనిక అనే వ్యక్తి బీసీ ఉప కులం ( తమ్మాల తమ్మాల) కి చెందిన వ్యక్తి కాగా రేగొండ పంచాయతీ సర్పంచ్ ఎస్సీ మహిళా రిజర్వుడు కావడంతో దురుద్దేశంతో ఉద్దేశపూర్వకంగా ఎస్సీ ఉపకులమైన గోసంగి సర్టిఫికెట్ తీసుకొనితప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పొందించి,అదే పత్రాన్ని ఎన్నికల నామినేషన్ లో సమర్పించి

ఎన్నికలలో పోటీ చేశారని, తప్పుడు ధ్రువీకరణ పత్రం ఉపయోగించి

ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను, ప్రజలను మోసం చేశారని, వారి తండ్రిగారైన పురుషోత్తమ రవి వారి స్కూలు రికార్డులో బీసీ ఉపకులమైన తమ్మాలకు చెందిన వారిగా నమోదై ఉన్నది ఫిర్యాదు చేస్తూ వాన రాశి మౌనిక 5వ తరగతి స్కూలు రికార్డులలో కూడ కూడా బీసీ ఉప కులానికి సంబంధించిన (సోన్నాయిలా) అని ఉన్నది బీసీ కులానికి చెందినదై పోటీలో గెలిచారని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి పొందాలని రేగొండ రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఎస్సీ గోసంగి కులం సర్టిఫికెట్ తీసుకొని ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందడం జరిగిందనీ, ఆమె కులం ఎస్సీ కాదనటానికి నిరూపించడానికి మేము మీకు వారికి స్కూల్ సర్టిఫికెట్లు నకలు దరఖాస్తుతో పాటు జతచేస్తు, కొన్ని రోజుల కింద జిల్లా కలెక్టర్, ఎంపీడీవో, ఎస్ఐలకు



ఫిర్యాదు చేసిన చర్యలు లేవని, ఇంతకు ముందు కూడా

కాటారం మండలానికి చెందిన గుండ్రాతిపల్లె గ్రామానికి చెందిన తోటపల్లి సావిత్రి గాండ్ల రెడ్డి కులానికి సంబంధించిన ఓసి వ్యక్తి అయినప్పటికీ ఆమె కూడా రేగొండ తహశీల్దారు సిబ్బందితో కుమ్మక్కై బీసీ కులం సర్టిఫికెట్ పొంది ఎన్నికలలో గెలుపొందడం జరిగిన సంఘటనలపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ను కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు రేగొండ మాదిగ జాగృతి సంఘం నాయకులు గడ్డం సుధాకర్, కోలపాక బిక్షపతి, మైస రమేష్, గజ్జల పైడయ్య, మైస సంజీవ్ లు అందజేసినట్లు తెలిపారు. అలాగే తప్పుడు సర్టిఫకేట్ తీసుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన వాన రాశి మౌనిక పై వారికి సహకరించిన సిబ్బందిపై చట్టరీత్య చర్య తీసుకుని, తమకు న్యాయం చేయాలని మాదిగ జాగృతి సంఘం నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషనర్ ను కోరారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది



సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20:

నూతన మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్ష్మాది శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ను కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.చైర్మన్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ ఉన్నారు.


# సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (భారతశక్తి): కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య



పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్ చైర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా: బాహుపేట సర్పంచ్ కవిడె మహేందర్



భారత శక్తి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (ఫిబ్రవరి 20): గ్రామ ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి నితంతరం కృషి చేస్తానని యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామ సర్పంచ్ కవిడె మహేందర్ అన్నారు. గ్రామంలోని కుండే లక్ష్మికి చెందిన ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కుల మతాలు, రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి తోడ్పడతానని, అందుకోసం గ్రామ ప్రజల ఐక్యతే అభివృద్ధికి పునాది అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని అనంతరం గ్రామ సర్పంచ్ గా అందరికీ అందుబాటులో ఉండి నిస్వార్థశీగా సేవాలందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీమతి లలిత, వార్డు సభ్యులు పంజాల సురేష్, కుండె శంకర్, మోటె నాగరాజు, కంకల లావణ్య, బుడిగె కిష్టమ్మ, మోటె అరవింద్, పి.ఆదాము, బీమగాని భార్గవి, ఎండి.రహీమ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొలువుల సాధనకు కావాల్సిన మెటీరియల్ అందిస్తాం : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (భారతశక్తి): నిరుద్యోగులైన ఉత్సాహవంతులు యువతి యువకులకు డీఎస్సీ,



గ్రూప్ వన్ గ్రూప్ టు, ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కావలసిన మెటీరియల్, పుస్తకాలు, ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతి యువకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంను గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి, గ్రంథాలయంలోని అన్ని గదులను పరిశీలించి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి యువకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే యువతి యువకులు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని, అవసరమైతే అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ఐటీడీఏ తరఫున అందిస్తామన్నారు. గిరిజన యువతి యువకులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మారుమూల మండలాలలో గ్రంథాలయంలు లేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రుగొండ, టేకులపల్లి, దమ్మపేట మండలాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా సహకరించాలని గ్రంథాలయం చైర్మన్ వీరబాబు పిఓ దృష్టికి తీసుకురాగా ఆ మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఖాళీగా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని వెంటనే ప్రతిపాదనలు తనకు పంపించాలని, తప్పనిసరిగా ఆ మండలాలలో గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన: సిఐ పాటి నాగబాబు

మణుగూరు, ఫిబ్రవరి 20 (భారతశక్తి): సైబర్ నేరాలు, కొత్త చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మణుగూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాటి నాగబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు సైబర్ నేరాలపై సిఐ అవగాహన కల్పించారు. ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం



అందించాలన్నారు. విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపదలో ఉంటే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను, అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి, వాట్సప్ గ్రూపులల్లో వచ్చే ఏపికె వంటి యాప్ లు డౌన్‌లోడ్ చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నాయన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నగేష్, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సినిమా



## ఇండియాలోనూ స్ట్రీమింగ్

త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఈషా. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సిరి హనుమంతు, పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటించారు. గతేడాది చివర్లో రిలీజైన ఈ హారర్ థ్రిల్లర్ తాజాగా ఓటీటీలోకి వచ్చింది. కొన్ని రోజుల క్రితమే ఇండియా కాకుండా ఇతర దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు ఇక్కడ కూడా స్ట్రీమింగ్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా అందుబాటులోకి వచ్చింది. సినిమా కథ విషయానికొస్తే.. ఆత్మలనేవి లేవని బలంగా నమ్ముతూ.. మూఢనమ్మకాల పేరుతో జనాల్ని దోచుకుంటున్న బురిడీ బాబాలు, దొంగ స్వామీజీల ఆట కట్టించడం పనిగా పెట్టుకున్న మిత్రులు కల్యాణ్, వినయ్, నయన, అపర్ణలకు ఆంధ్ర ఒడిశా సరిహద్దులో జీవిస్తున్న ఆది దేవ్ బాబా గురించి తెలిసి అతని ఆట కట్టించేందుకు సిద్ధమవుతారు. ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే అనే సవాల్ అతడి నుంచి ఎదురు కావడంతో వాళ్లంతా మూడు రోజుల పాటు ఓ పాడుబడిన బంగ్లాలో జీవించేందుకు సిద్ధమవుతారు. ఆ తర్వాత ఏమైందనేది కథ.

## విజయ్ ఇంటికి విద్యుత్ కాంతులు



హైదరాబాద్‌లో విజయ్ దేవరకొండ నివాసం విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో మెరిసిపోతోంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. సాధారణంగా ఇలాంటి అలంకరణలు పెళ్లి శుభకార్యాల సమయంలో కనిపిస్తుండటంతో అభిమానులు పెళ్లి ఏర్పాట్లు మొదలయ్యాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారనే ప్రచారం కొనసాగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన వివాహ ఆహ్వాన పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం చర్చకు దారితీసింది. ఆ ఆహ్వానంలో మార్చి 4న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో విందు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా, రష్మిక మందన్న ముంబై విమానాశ్రయంలో కనిపించడం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది.

## సౌత్ వాళ్లంటే చిన్నచూపు

దక్షిణాది చిత్రసీమలో అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రెజీనా కసాండ్రా రెండు దశాబ్దాలుగా తన సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. చెన్నైలో జన్మించిన ఈ అమ్మడు చిన్న వయసులోనే ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలోకి అడుగుపెట్టింది. తొమ్మిదేళ్ల వయసులో పిల్లల టీవీ కార్యక్రమానికి యాంకర్‌గా కెమెరా ముందుకొచ్చింది. తమిళ చిత్రం 'కంద నాళ్ ముదల్'లో బాలనటిగా కనిపించి సినీ రంగంలో ప్రవేశించారు. తెలుగులో 'శివ మనసులో శృతి'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో హిందీ చిత్రసీమలో ఎదురైన అవమానాలను షేర్ చేసుకున్నారు. కొందరు మాటలతోనే కాకుండా వ్యవహారంలోనూ తనను తక్కువగా చూసిన సందర్భాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో సరైన కథలను ఎంపిక చేసుకోవడం కష్టంగా మారిందని రెజీనా చెప్పింది. ఎక్కువగా ప్రాధాన్యత లేని పాత్రలే వచ్చేవని, అవి చేయడం సులభమే అయినప్పటికీ తాను ప్రధానంగా భిన్నమైన, కంటెంట్ ఉన్న పాత్రలకే ప్రాధాన్యం ఇచ్చానని, మెయిన్‌స్ట్రీమ్ కమర్షియల్ పాత్రల కంటే వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపింది. అదే సమయంలో బాలీవుడ్‌లో అప్పట్లో ఎదురైన పరిస్థితులు ఎప్పటికీ అలాగే ఉండవని అభిప్రాయపడింది.






## మానస వారణాసి

### అదృష్టం మామూలుగా లేదే!

వెండితెరపై హీరోయిన్ గా కనిపించాలంటే అందం ఒక్కటే వుంటే సరిపోదు .. అదృష్టం కూడా ఉండాలి. ఎందుకంటే ఎంతటి గ్లామర్ ఉన్నప్పటికీ .. టాలెంట్ ఉన్నప్పటికీ .. స్టార్ డమ్ దక్కడం అంత తేలికగా జరగదు. చాలామంది హీరోయిన్స్ తమ సినిమా హిట్ అయితే చాలు, తమ మార్కెట్ .. పారితోషికం పెరిగిపోతుందని అనుకుంటారు. కానీ సినిమా హిట్ అయినా ఒక్కోసారి ఆ క్రెడిట్ ఎవరి ఎకౌంటులోకో వెళ్లిపోతూ ఉంటుంది. అందుకే అంటారు అదృష్టం కూడా ఉండాలని. హీరోయిన్స్ ఒకప్పటి మాదిరిగా తెరపై ఎక్కువ కాలం పాటు రాజ్యం చేసే పరిస్థితి లేదు. అందువలన ప్రతి సినిమా వాళ్లకి చాలా విలువైనదిగానే కనిపిస్తూ ఉంటుంది. హిట్ అయిన సినిమాతో మరింత పాప్యులర్ కావాలనే కోరుకుంటూ ఉంటారు. అయితే ఒక్కోసారి మొదటి ప్రయత్నం నిరాశపరిచినా, రెండో ప్రయత్నంతో దశ తిరిగిపోతూ ఉంటుంది. అలాంటి అందాల నాయికల జాబితాలో తాజాగా మానస వారణాసి పేరు కూడా చేరిపోయింది. మానస వారణాసి తెలంగాణ అమ్మాయి. అనేక అందాల పోటీలలో బహుమతులు గెలుచుకున్న నాజూకు నాయిక. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమా తరువాత అంతా ఈ బ్యూటీని గురించే మాట్లాడుకుంటున్నారు. పొన్నాగి పూలతో పోతబోసినట్టు .. తామర రేకులతో రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరి పేరు ఇప్పుడు యూత్ జపించే మధురమైన మంత్రమైపోయింది. ప్రస్తుతం టాలీవుడ్ లో గట్టిపోటీలేదు. ఇలాంటి సమయంలో ఎంట్రీ ఇవ్వడం ఈ భామకి కలిసొచ్చే విషయం. యంగ్ హీరోలంతా తమ ప్రాజెక్టుల కోసం ఇప్పుడు ఈ బ్యూటీని రికమెండ్ చేస్తున్నట్టుగా టాక్. సౌందర్యానికి సరైన అర్థంలా కనిపించే మానస వారణాసి, ముమ్ముందు మరెన్ని మహిమలు చేస్తుందో చూడాలి.

## చెన్నై నగరాన్ని చాలా మిస్ అవుతున్నాను: ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. తాను పుట్టి పెరిగిన చెన్నై నగరంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్‌కు రాకముందు తన బాల్యం అక్కడే గడిచిందని, అప్పుడప్పుడు ఆ నగరాన్ని చాలా మిస్ అవుతుంటానని తెలిపారు. ఇటీవల హిట్టయిన 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందంతో ప్రభాస్ ముచ్చటించారు. ఈ సినిమాలో సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించారు. సినిమా కథలో ఎక్కువ భాగం చెన్నై నేపథ్యంలో సాగుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్.. "మీరు చెన్నై నుంచి ఇక్కడికి వచ్చారని విన్నాను. చెన్నై గురించి మీకేం గుర్తుంది?" అని ప్రభాస్‌ను అడిగారు. దీనికి ప్రభాస్ బదులిస్తూ, "నేను పుట్టింది అక్కడే. చెన్నైలోని డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నాను. హైదరాబాద్ వచ్చాక తమిళం దాదాపు మర్చిపోయాను. కానీ, రాజు మాస్టర్, ప్రభు మాస్టర్ వంటి వారితో పాటు తెలుగు పరిశ్రమలో పనిచేసే చాలా మంది టెక్నీషియన్లు తమిళులే. వారితో మాట్లాడుతూ ఉండటం వల్ల నా తమిళం మళ్లీ మెరుగైంది. ఇప్పటికీ చెన్నై వెళ్లినప్పుడు డాన్ బాస్కో స్కూల్ ను చూస్తుంటాను. ఆ నగరం నాకెంతో ఇష్టం" అని తన జ్ఞాపకాలను పంచుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై అజయ్ కుమార్ రాజు నిర్మించగా, యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.

## 'కాక్ టెయిల్ 2'లో రష్మిక పాత్రపై వైరల్ న్యూస్

వరుస విజయాలతో దూసుకుపోతున్న రష్మిక మందన్న, ఇప్పుడు మరో ప్రయోగాత్మక పాత్రతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ మూవీగా భావిస్తున్న 'కాక్‌టెయిల్ 2'లో ఆమె పోషిస్తున్న పాత్ర గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రానున్న ఈ చిత్రంలో కృతి సనన్, రష్మిక మందన్న కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ మీడియా సమాచారం ప్రకారం.. ఈ సినిమాలో వీరిద్దరూ



స్వలింగ ప్రేమికులుగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం రాకపోయినప్పటికీ వీరి పాత్రల గురించి ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇదొక విభిన్నమైన ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని, రష్మికకృతి పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, ఈ వార్త సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

*** షూటింగ్ పూర్తి.. త్వరలోనే రిలీజ్**

హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ జనవరి 31వ తేదీతో పూర్తయింది. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె నటించిన సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' చిత్రానికి ఇది సీక్వెల్‌గా వస్తోంది. ఈ సినిమాలో షాహిద్ మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తారని దర్శకుడు వెల్లడించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని చెప్పారు. విభిన్న పాత్రలతో తన మల్టీటాలెంట్‌ను నిరూపించుకుంటున్న రష్మికకు, ఈ 'కాక్‌టెయిల్ 2' బాలీవుడ్‌లో మరో పెద్ద బ్రేక్ ఇస్తుందేమో చూడాలి.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

- హయత్ నగర్ సర్కిల్‌లో మున్సిపల్ కమిషనర్ సుడిగాలి పర్యటన
- * చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపునకు ఆదేశం
- ఆస్తి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

హయత్ నగర్, ఫిబ్రవరి 20: భారత శక్తి : మున్సిపల్ పరిధిలో శానిటేషన్, ఇంజనీరింగ్ పనులు మరియు ఆస్తి పన్ను వసూళ్లలో అధికారులు మరింత పట్టుదలగా పనిచేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టీ. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ ఆదేశించారు. శుక్రవారం ఆయన హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని వివిధ వార్డుల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

**పరిశుభ్రతపై ప్రత్యేక నజర్**



మునగనూరు రోడ్, వెంకటేశ్వర కాలనీ, సాహెబ్ నగర్ జోడు బావి ప్రాంతాల్లోని చెత్త నిల్వ ప్రాంతాలను (GVP) కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆటో డ్రైవర్లతో నేరుగా మాట్లాడి, చెత్త సేకరణ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుమ్మరి కుంట చెరువును సందర్శించిన ఆయన, అక్కడ పేరుకుపోయిన గుర్రపుడెక్కను చూసి అసహనం వ్యక్తం చేశారు. వెంటనే గుర్రపుడెక్కను తొలగించి, చెరువు పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**నాణ్యతతో కూడిన నిర్మాణాలు:**





పర్యటనలో భాగంగా మునగనూరు రోడ్‌లో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని స్పష్టం చేశారు. అలాగే:
వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద నిర్మించ తలపెట్టిన నూతన సర్కిల్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించారు. సచివాలయ నగర్‌లో జరుగుతున్న థీమ్ పార్క్ పనులను సందర్శించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**పన్ను వసూళ్లపై 'స్పెషల్ డ్రైవ్'**


ఆస్తి పన్ను వసూళ్లపై వార్డుల వారీగా కమిషనర్ సమీక్ష నిర్వహించారు. బకాయిలు అధికంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**పాల్గొన్న అధికారులు:**

ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి. వంశీకృష్ణ, ఏసీపీ విజయలక్ష్మి, ఈఈ నాగేందర్, ఏఎంఓహెచ్ డా. సూరజ్ కిరణ్ గౌడ్, డీఈఈ నీలిమ, ఏఎంసీలు దినేష్ సింగ్, వెంకన్న, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్రస్టెడ్ కోర్సుతో ఇంటర్.. ఎదిగే భవిష్యత్తుకు ఎంట్రన్స్

**విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ఆర్ట్స్ అండ్ హ్యుమానిటీస్, కామర్స్, సైన్స్ విభాగాల్లో సబ్జెక్టులను ఎంచుకుంటారు. దేశంలో సుమారు 14 శాతం మంది విద్యార్థులు కామర్స్‌ను హయ్యర్ సెకండరీ తరగతుల్లో ఎంచుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా సైన్స్ స్ట్రీమ్ పై మక్కువ చూపుతున్నారు. కర్ణాటక విద్యార్థులు ఎక్కువగా కామర్స్‌పై ఆసక్తి చూపుతున్నారు. అండర్ గ్రాడ్యుయేట్‌లో ఏ కోర్సులో చేరాలనుకుంటున్నారో, దాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలి. ఎందుకంటే అండర్ గ్రాడ్యుయేట్ లెవల్‌లో చేరే కోర్సుల్లో మొదట ఆర్ట్స్ సైన్స్, కామర్స్, ఆ తర్వాత ఇంజినీరింగ్ ఉంది. ఇది వారు చదవాలనుకునే కోర్సులను బట్టి లేదా వారికున్న అవకాశాలు, వసతులను బట్టి ఉంటుంది.**



### ఇంటర్‌లో ఏ సబ్జెక్టు తీసుకోవాలి

- మన ఇంట్రెస్ట్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అయితే, దానికి తగ్గ సామర్థ్యం ఉందనుకుంటే కామర్స్ కోర్సులో చేరి, ఆ తర్వాత బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ వంటి కోర్సుల్లో చేరవచ్చు. చాలావరకు బిజినెస్ కోర్సుల్లో ఏ స్ట్రీమ్ వారైనా చేరవచ్చు. కానీ బిజినెస్ ఎడ్యుకేషన్‌లో అకౌంట్స్, కామర్స్, మ్యాథమెటిక్స్ వంటి వాటిపై పట్టు ఉంటే మంచిది. కొన్ని అడ్మిషన్లలో మ్యాథమెటిక్స్ అవసరం ఉంటుంది. కాబట్టి ముందు నుంచే వాటిపై అవగాహన పెంచుకోవచ్చు.

### ఏ స్కిల్స్ అవసరం

- ప్రతి రంగంలో బిజినెస్ మేనేజర్ల అవసరం ఉంది. ఎన్నో ఇండస్ట్రీస్‌లో అనేక అవకాశాలున్నాయి. ప్రతి ప్రొఫెషన్‌లో బిజినెస్ స్కిల్స్ అవసరం. ఎకనామిక్స్, డేటా అనాలిసిస్ పట్ల అవగాహన ఉంటే ముఖ్యమైన బిజినెస్ నిర్ణయాలు తీసుకోవచ్చు. అలాగే ఫైనాన్షియల్ అకౌంటింగ్ కూడా అవసరమే. ఇవి సబ్జెక్ట్స్‌లో నేర్చుకోవచ్చు. నాయకత్వ, కమ్యూనికేషన్, ఇతరులతో సంప్రదింపులు చేయగల నైపుణ్యాలు, నెట్‌వర్కింగ్ అవసరం. పెరిగిన ఐఐఎంల సంఖ్య బిజినెస్ మేనేజ్‌మెంట్ రంగం పట్ల పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తుంది.

### మేనేజ్‌మెంట్ కోర్సులు

- సాధారణంగా గ్రాడ్యుయేషన్ తర్వాత ఎంబీఏ చేసేవారు. అండర్ గ్రాడ్యుయేట్ లెవల్‌లో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు ఉన్నాయి. అలాగే గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చేయవచ్చు. ఇంటర్ పూర్తయిన తర్వాత ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ 5 సంవత్సరాల కోర్సులు ఉన్నాయి. బీబీఏ ప్రోగ్రాం మూడు సంవత్సరాల కోర్స్. కానీ కొత్త ఎడ్యుకేషన్ పాలసీ వచ్చిన తర్వాత బీబీఏ (ఆనర్స్) అని నాలుగు సంవత్సరాల కోర్సును కొన్ని కళాశాలలు నిర్వహిస్తున్నాయి.

### ఉపాధి అవకాశాలు

- ఇండస్ట్రియల్ రెవల్యూషన్ మొదలైనప్పటి నుంచి మేనేజర్ల అవసరం పెరిగింది. ఒక కంపెనీ ముందుకెళ్లాలంటే ప్రతి డిపార్ట్‌మెంట్‌లో సరైన స్కిల్స్ ఉన్న మేనేజర్ల అవసరం ఎంతో ఉంది. మేనేజ్‌మెంట్ కోర్స్ చేసిన వారికి ఎన్నో అవకాశాలున్నాయి. వారి స్కిల్స్, నాలెడ్జ్, ఎబిలిటీని బట్టి తగిన రంగంలో ఉద్యోగంలో చేరవచ్చు.

### హ్యూమన్ రిసోర్సెస్/ మానవ వనరులు

- ప్రతి సంస్థకు పనిచేసే ఉద్యోగులు కావాలి. సంస్థకు సరైన వ్యక్తులను ఎంచుకోవడంలో హెచ్ఆర్ పాత్ర చాలా ముఖ్యమైనది. పీపుల్ స్కిల్స్ ఉన్నవారు ఈ పదవిలో రాణించగలరు. రిక్రూట్‌మెంట్, హైరింగ్, ప్లానింగ్, కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ప్రాబ్లమ్ సాల్వింగ్, అడ్వైజింగ్‌లో స్కిల్స్ ఉండాలి.

### మార్కెటింగ్ లేదా సేల్స్

- కంపెనీ విలువలను, ప్రొడక్టులను సరిగ్గా రిప్రజెంట్ చేస్తూ, క్లయింట్లను దృష్టిలో పెట్టుకోవడం వీరి బాధ్యత. మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం. మార్కెట్ విశ్లేషణ, పరిశోధన లేదా మార్కెటింగ్ ప్రణాళిక వేయడం, మార్కెట్లో అస్థిరతను, క్లయింట్ లేదా కొనుగోలుదారుల అవసరాన్ని అర్థం చేసుకోగలగడం ఈ ఉద్యోగానికి అవసరం. తమ ప్రొఫెషన్‌కి సంబంధించిన టెక్నికల్ స్కిల్స్ టూల్స్‌ని ఉపయోగించగలగాలి.

### అడ్వర్టైజింగ్ అండ్ పీఆర్

- ప్రతి వ్యాపారానికి ప్రకటనలు, పీఆర్ నిర్వహణ అవసరం ఉంటుంది. మార్కెటింగ్ టీమ్స్‌తో కలిసి పని చేయాలి, వారికి అనుగుణంగా అడ్వర్టైజింగ్ క్యాంపెయిన్ రచించాలి. వారి ఆలోచనలను సరిగ్గా చెప్పగలగాలి. ప్లానింగ్, ఆర్గనైజింగ్, కో ఆర్డినేషన్ అవసరం. కస్టమర్ రిలేషన్ మేనేజర్లు, పబ్లిక్ రిలేషన్స్ సిబ్బంది, పీఆర్ రచయితలు, కాపీ రైటర్లుగా ఉద్యోగాలు పొందవచ్చు.

### ఆర్థిక విశ్లేషకుడు

- ఒక సంస్థకు కొత్త అవకాశాలను గుర్తించడానికి, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడానికి క్లిష్టమైన విశ్లేషణ నైపుణ్యాలను ఉపయోగించి యాజమాన్యానికి సలహాలు ఇస్తాడు. ఫైనాన్షియల్ అనలిస్ట్ కావడానికి, సాధారణ బీబీఏ డిగ్రీ లేదా ఫైనాన్స్ స్పెషలైజేషన్‌తో ఉన్న బీబీఏ డిగ్రీని ఎంచుకోవచ్చు. గణితం లేదా ఫైనాన్స్ సంబంధిత డిగ్రీ, ఎంబీఏ కూడా సహాయపడుతుంది.

### ఆపరేషన్స్/ లాజిస్టిక్స్ నిర్వహణ

- మంచి ఫలితాల కోసం వ్యాపార కార్యకలాపాలను సమన్వయం చేయడం వీరి పని. ఆపరేషన్స్ మేనేజర్, బిజినెస్ కన్సల్టెంట్, బిజినెస్ అనలిస్ట్ వంటి అవకాశాలున్నాయి.

### ఇతర రంగాలు

- బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్స్, ఎయిర్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్, ఫైనాన్స్, ఫారిన్ ట్రేడ్ మార్కెటింగ్, అకౌంటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ వంటి విభిన్న రంగాల్లో ఉద్యోగావకాశాలున్నాయి.

### ఇతర అవకాశాలు

- సొంత వ్యాపారం లేదా కుటుంబ వ్యాపారం నిర్వహించవచ్చు. విద్యారంగంలో బాధ్యతలు నిర్వహించవచ్చు. హయ్యర్ ఎడ్యుకేషన్ చేయవచ్చు. సివిల్ సర్వీసెస్ వైపు ప్రయత్నించవచ్చు.

### ఎంట్రన్స్ పరీక్షకు ఎలా చదవాలి?

- వెర్బల్ ఎబిలిటీ విభాగంలో వొకాబులరీ, గ్రామర్, ప్యాసేజ్ బేస్డ్ జంబుల్డ్ సెంటెన్స్, పేరా కంప్లీషన్ వంటి ప్రశ్నలు ఉంటాయి.
- పదాల అర్థాలను నేర్చుకోవడంతో పాటు వాటిని ఉపయోగించడం నేర్చుకోవాలి. గ్రామర్ రూల్స్‌పై పట్టు ఉండాలి. మాట్లాడే మాటల్లో, రాసే రాతల్లో ఉపయోగించే పదాలపై, గ్రామర్‌పై దృష్టి పెట్టాలి. పుస్తక పఠనం అలవర్చుకోవడం వల్ల పేరాగ్రాఫ్ బేస్డ్ ప్రశ్నలు బాగా చేయగలరు. అంతేకాదు చదివిన మంచి పుస్తకం గురించి చెప్పమని ఇంటర్వ్యూలో అడగవచ్చు.
- క్వాంటిటేటివ్ సెక్షన్‌లో బాగా సాధన చేయాలి. ప్రశ్నలను చదవడం, సాల్వ్ చేయడం అలవర్చుకోవాలి. స్పీడ్‌గా, కరెక్ట్‌గా లెక్కలు చేయగలగాలి. కాన్సెప్ట్, క్లారిటీ అవసరం.
- లాజికల్ రీజనింగ్ సెక్షన్‌లో రాణించాలంటే క్రిటికల్ థింకింగ్‌ని అలవర్చుకోవాలి. అనలిటికల్ రీజనింగ్ ప్రశ్నలు, పజిల్స్ చేయాలి.
- రైటింగ్ స్కిల్స్ మెరుగుపరుచుకోవాలి. కరెంట్ అఫైర్స్ పట్ల అవగాహన ఉంటే కొన్ని పరీక్షలకు ఉపయోగపడుతుంది. అలాగే ఇంటర్వ్యూలో ఏదైనా విషయంపై అభిప్రాయం అడిగితే జవాబు చెప్పవచ్చు.
- ఈ పరీక్షల ఎలిజిబిలిటీ క్రైటీరియాలో ఇంటర్ పూర్తిచేయడం, ఉత్తీర్ణత శాతం గురించిన విషయాలున్నాయి. దేశంలోని కొన్ని కళాశాలలకు మాత్రమే మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ కామర్స్ అవసరం ఉండవచ్చు. ఎప్పుడైనా సరే ఎలిజిబిలిటీ చూసుకొనే పరీక్షకు అప్లై చేయడం మంచిది. కానీ ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే బీబీఏ చదివేటప్పుడు మ్యాథమెటిక్స్, కామర్స్ నాలెడ్జ్ అవసరం. కాబట్టి ఇంటర్‌లో ఆయా సబ్జెక్ట్స్ తీసుకుంటే ఎక్కువ ఉపయోగపడే అవకాశం ఉంది.



### టాప్ కాలేజీలు

**ఐఐఎం ఇండోర్**

- మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ అంటే ఐఐఎం లే గుర్తుకు వస్తాయి. ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ ఐదు సంవత్సరాల కోర్సును మొదలుపెట్టిన మొదటి ఐఐఎం ఇది. వెర్బల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఎబిలిటీని రాత పరీక్ష ద్వారా టెస్ట్ చేస్తారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ.
- ఐపీఎం ప్రోగ్రాం, పీజీపీ ప్రోగ్రాం ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021-23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ రూ.1.4 కోట్లు. యావరేజ్ ప్యాకేజీ రూ.30 లక్షలు. కన్సల్టింగ్, ఫైనాన్స్, ఏహెచ్ఆర్ అండ్ జనరల్ మేనేజ్‌మెంట్, ఐటీ అనలిటిక్స్, సేల్స్ మార్కెటింగ్ రంగాల్లో విద్యార్థుల జాబ్ సెలక్షన్స్ జరిగాయి.

### ఐఐఎం రాంచీ

- ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ కోర్స్ సెలక్షన్స్ కోసం, ఇండోర్ నిర్వహించే ఐపీఎం పరీక్ష స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఆ తర్వాత ఇంటర్వ్యూ ఉంటుంది.
- మూడు సంవత్సరాలు చదివిన తర్వాత బ్యాచిలర్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ ఇస్తారు.
- మూడు సంవత్సరాల తర్వాత ఎగ్జిట్ ఆప్షన్ ఉంది.
- ఐఐఎం రాంచీ ఐపీఎం ప్రోగ్రాంను 2022లో ప్రారంభించింది. కాకపోతే ఎంబీఏ ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021-23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ (ఇంటర్నేషనల్) రూ.67 లక్షలు, డొమెస్టిక్ రూ.37 లక్షలు. యావరేజ్ ప్యాకేజీ రూ.17 లక్షలు.

### ఐఐఎం రోహతక్

- ఐఐఎం రోహతక్ 2019లో ఐపీఎం ప్రోగ్రాంను ప్రారంభించింది. ఐదు సంవత్సరాల ఈ ప్రోగ్రాం బీబీఏ + ఎంబీఏ ప్రోగ్రాం. మూడు సంవత్సరాల తర్వాత ఎగ్జిట్ ఆప్షన్ ఉంది.
- ప్లేస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం 2021-23 బ్యాచ్ హయ్యెస్ట్ ప్యాకేజీ రూ.36 లక్షలు (డొమెస్టిక్). యావరేజ్ ప్యాకేజీ రూ.18 లక్షలు.
- అడ్మిషన్ కోసం రోహతక్ నిర్వహించే IPMAT పరీక్ష రాయాలి. అందులో క్వాలిఫై అయిన తర్వాత ఇంటర్వ్యూకి పిలుస్తారు. అకడమిక్స్, ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఫైనల్ సెలక్షన్ ఉంటుంది. పరీక్షలో క్వాంటిటేటివ్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్‌ని పరీక్షిస్తారు.



# అమీర్‌పేటలో అగ్నికీలలు: హైడ్రా అప్రమత్తతతో ఊపిరి పీల్చుకున్న బాధితులు

* సకాలంలో స్పందించిన డీఆర్ఎఫ్ బృందాలు.. 50 మంది సురక్షితం.
* రోప్ లాడర్ల సాయంతో సాహసోపేత రక్షణ చర్యలు
* ఘటనా స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారతశక్తి): నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన అమీర్‌పేటలో శుక్రవారం పెను ప్రమాదం తప్పింది. వందలాది శిక్షణ కేంద్రాలు, వేలాది మంది విద్యార్థులతో నిత్యం కిటకిటలాడే ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు భయాందోళనలకు గురిచేశాయి. అయితే, హైడ్రా విపత్తు నిర్వహణ బృందాలు (DRF) మెరుపు వేగంతో స్పందించి, మృత్యువుతో పోరాడుతున్న 50 మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడంతో పెను విషాదం ముగిసింది.

* **నిమిషాల వ్యవధిలో రక్షణ చర్యలు**

ఆదిత్య ఎన్‌క్లేవ్‌లోని నీలగిరి బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న విద్యుత్ ప్యానల్ బోర్డులో ఉదయం 11 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. విద్యుత్ కేబుళ్లు తగలబడటంతో దట్టమైన పొగలు భవనం అంతటా అలుముకున్నాయి. సరిగ్గా 11:01 గంటలకు హైడ్రా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందగా.. కేవలం మూడు నిమిషాల్లోనే (11:04 గంటలకు) క్షేత్రస్థాయిలో ఉన్న డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. ఫైర్ ఎక్స్టింగ్విషర్లతో మంటలను అదుపు చేస్తూనే, మరోవైపు భవనంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రంగంలోకి దిగారు.

* **సాహసోపేతంగా 'రోప్ లాడర్' ఆపరేషన్**

మంటలు, పొగలు మెట్ల మార్గాన్ని పూర్తిగా ముంచెత్తడంతో రెండో అంతస్తులోని వారు పైనే చిక్కుకుపోయారు. ప్రాణభయంతో అల్లాడుతున్న



వారిని కాపాడేందుకు హైడ్రా సిబ్బంది ఆధునిక 'రోప్ లాడర్లను' వినియోగించారు. కిటికీల ద్వారా తాళ్ల నిచ్చెనలను అమర్చి సుమారు 50 మందిని క్షేమంగా కిందకు దించారు. అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయడంతో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకుండానే గండం గడిచింది.

* **ప్రమాద స్థలిలో కమిషనర్ సమీక్ష:**

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "సకాలంలో స్పందించడం వల్లే ప్రాణనష్టం తప్పింది. గత నెలలోనే అగ్నిమాపక, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి తనిఖీలు చేసి, నిబంధనలు పాటించని దుకాణాలను సీజ్ చేశాం. సేఫ్టీ చర్యలు చేపట్టేందుకు ఇచ్చిన గడువు ముగియగానే మరోసారి కఠినమైన తనిఖీలు చేపడతాం."

**భద్రతపై నివేదిక:**

ప్రస్తుత అగ్నిప్రమాద చట్టాల్లో అవసరమైన మార్పులు, చేర్పులపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజలు, భవన యజమానులు కూడా స్వచ్ఛందంగా అగ్నిమాపక నిబంధనలు పాటించాలని, అత్యవసర సమయాల్లో బయటపడే మార్గాల్లో ఎటువంటి అడ్డంకులు ఉంచకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అదనపు డైరెక్టర్ శ్రీ వర్ల పాపయ్య, ఏడీఎఫ్ఓ శ్రీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

### సిద్ధార్థలో 'వేలిముద్రల' రాజ్యమా?

# అధ్యాపకుల బతుకులతో చెలగాటమా?

* నిప్పులు చెరిగిన TSTCEA రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్
* పదిహేనేళ్ల చాకిరీకి ప్రతిఫలం.. రోడ్డున పడేయడమేనా? | సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం నేరపూరితం
* SITS యాజమాన్యం అక్రమాలపై ఢిల్లీ వేదికగా పోరాటం: సంతోష్ కుమార్ హెచ్చరిక



హైదరాబాద్, (నారపల్లి), ఫిబ్రవరి 19 (భారత శక్తి) : "కళాశాల అంటే విద్యా దేవాలయం కావాలి.. కానీ నారపల్లిలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ (SITS) యాజమాన్యం దాన్ని ఒక 'కంపెనీ'లా మార్చేసింది. లాభాల కోసం అధ్యాపకుల రక్తాన్ని పీల్చేస్తూ, వారి భవిష్యత్తును కాలరాస్తోంది" అంటూ తెలంగాణ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (TSTCEA) రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం నాడు బాధిత అధ్యాపకులతో కలిసి ఆయన యాజమాన్యం తీరును ఎండగట్టారు.

**సర్టిఫికెట్ల నిర్బంధం.. చట్టవిరుద్ధం!**

అధ్యాపకుల ఒరిజినల్ సర్టిఫికెట్లను యాజమాన్యం తన వద్దే అట్టిపెట్టుకోవడంపై సంతోష్ కుమార్ ఘాటుగా స్పందించారు. "అధ్యాపకుల సర్టిఫికెట్లు మీ జాగీరా? వాటిని ఇవ్వకుండా వేధించడం రాజ్యాంగ విరుద్ధం. 12 నుండి 15 ఏళ్ల పాటు సంస్థను నమ్ముకున్న వారికి గ్రాడ్యుటీ ఇవ్వకపోగా, కనీసం బకాయిలు చెల్లించకుండా గెంటివేయడం సిగ్గుచేటు" అని ధ్వజమెత్తారు.

* **తంబ్ ఇంప్రెషన్ల మాయాజాలం..**

విద్యార్థుల భవిష్యత్తు ఏమైపోవాలి? కళాశాలలో చదువు చెప్పే నిజమైన అధ్యాపకులు లేరని, కేవలం రికార్డుల కోసం 'వేలిముద్రలు' వేసే వారితో (Thumb Faculty) నెట్టుకొస్తున్నారని సంతోష్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు.

నిబంధనల ఉల్లంఘన: JNTUH, AICTE నిబంధనలను బేఖాతరు చేస్తూ, కేవలం కాగితాల మీద ఫ్యాకల్టీని చూపిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

నాణ్యత శూన్యం: నాణ్యమైన విద్యను గాలికొదిలేసి, ఫీజుల వసూళ్లపైనే యాజమాన్యం దృష్టి పెట్టిందని విమర్శించారు.

**ఢిల్లీకి చేరువలో సిద్ధార్థ అక్రమాలు!**

ఈ వ్యవహారంలో తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. "మేము ఇప్పటికే TGCHE చైర్మన్‌కు ఫిర్యాదు చేశాం. తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో UGC, AICTE అధికారులను కలిసి సిద్ధార్థ కాలేజీ గుర్తింపు రద్దు అయ్యే వరకు పోరాడుతాం. అధ్యాపకుల ఆత్మగౌరవంతో ఆడుకుంటే సహించేది లేదు" అని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు.

**బాధితుల ఆవేదన..**

దశాబ్ద కాలంగా పనిచేసినా కనీస గౌరవం లేకుండా తొలగించారని, కుటుంబాలు రోడ్డున పడ్డాయని బాధిత అధ్యాపకులు కన్నీటి పర్యంతమయ్యారు. సంతోష్ కుమార్ అండగా నిలవడంతో వారు తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించుకున్నారు.

# డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

– **అరుదైన కళాకారుడికి అభినందనలు : సీఐలు వినోద్ కుమార్, మహేశ్..**





ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): 'తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య' అని వనస్థలిపురం పోలీస్ ఇన్స్పెక్టర్ టి. మహేశ్, ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్ అన్నారు. అంతరించిపోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎల్బీనగర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్లకు వచ్చి ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మహేశ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సీఐలు మొగులయ్యను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని సీఐలు వినోద్ కుమార్ టి. మహేశ్ లు ప్రశంసించారు.

# నగర స్వచ్ఛతలో మీ పాత్ర కీలకం

* ట్రై కార్పొరేషన్ల కమిషనర్ల పిలుపు
* స్వచ్ఛ ఆటో కార్మికులతో ప్రత్యేక భేటీ
* ఉద్యోగ భద్రత, బీమాపై కమిషనర్ల హామీ
* వంద శాతం చెత్త సేకరిస్తామని కార్మికుల స్పష్టీకరణ




హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి) : గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి (ట్రై కార్పొరేషన్ల) పరిధిని ఆదర్శవంతంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులు పూర్తిస్థాయిలో సహకరించాలని కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, జి.సృజన, టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, కార్మికులతో వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్లు ఓపిగ్గా విని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.

* **100 రోజుల ప్రణాళికలో సానిటేషన్‌కే పెద్దపీట**

ఈ సందర్భంగా కమిషనర్లు మాట్లాడుతూ.. క్యూర్ (CURE) పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా త్వరలో '100 రోజుల కార్యాచరణ' ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక సేకరణే ముఖ్యం: నగరంలోని ప్రధాన రహదారులు, కాలనీల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించకూడదంటే ఇంటింటి నుంచి చెత్త సేకరణ (ప్రైమరీ కలెక్షన్) పకడ్బందీగా జరగాలని, ఇందులో స్వచ్ఛ ఆటోల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వంద శాతం సేకరణ: తమకు కేటాయించిన డివిజన్లలో ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా వంద శాతం చెత్తను సేకరించాలని సూచించారు.

**కార్మికులకు అండగా యంత్రాంగం:**

కార్మికుల సంక్షేమం పట్ల కమిషనర్లు పలు కీలక హామీలు ఇచ్చారు:

* భద్రత & బీమా: కార్మికుల ఉద్యోగ భద్రతకు పూర్తి హామీ ఇస్తూనే, విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగితే ఎక్స్‌గ్రేషియా, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు.
* నిరీక్షణకు చెక్: చెత్త అన్‌లోడింగ్ పాయింట్ల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన చోట 'పోర్టబుల్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లను' ఏర్పాటు చేస్తామన్నారు.
* ఆర్టీఓ ఇబ్బందులు లేకుండా: రవాణా అధికారుల నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం చేస్తామని భరోసా ఇచ్చారు.

**కార్మికుల ప్రతిజ్ఞ:**

* అధికారుల హామీల పట్ల హర్షం వ్యక్తం చేసిన స్వచ్ఛ ఆటో కార్మికులు.. తాము క్రమం తప్పకుండా విధులకు హాజరవుతామని, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి నగర స్వచ్ఛతలో భాగస్వాములవుతామని స్పష్టం చేశారు. ఏదైనా కారణంతో విధులకు రాలేకపోతే ముందే ఎస్.ఎఫ్.ఏ (SFA) లకు సమాచారం అందిస్తామని, తద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సహకరిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, రవి కిరణ్, యాదగిరి రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



# నేటి హైడ్రా ఫోన్ ఇన్ కార్యక్రమం రద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి) : ప్రతి శనివారం హైడ్రా నిర్వహించ తలపెట్టిన ``హైడ్రా ఫోన్ ఇన్`` కార్యక్రమాన్ని ఈ వారం 21వ తేదీన రద్దు చేస్తున్నట్టు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలు ఉండడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు వివరించారు. వచ్చే 28వ తేదీ నుంచి యథాతథంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకూ ఉంటుందని స్పష్టం చేశారు.

# ఎల్బీనగర్ చట్నీస్ హోటల్‌లో పేలుడు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# ప్రొఫెసర్ కాసింపై కేసుల కొట్టివేత

* **తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు**

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాసింపై నమోదైన రెండు క్రిమినల్ కేసులను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ తుకారాం ధర్మాసనం శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. సెక్షన్ 195 CrPC ప్రకారం నిర్దేశించిన నిబంధనలను పాటించకుండా నమోదు చేసిన కేసులు చట్టబద్ధంగా చెల్లుబాటు కావని న్యాయస్థానం స్పష్టం చేసింది.

**కేసు నేపథ్యం ఇదీ..**

గతంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ధర్నాలు, నిరసనలపై రిజిస్ట్రార్ నిషేధాజ్ఞలు జారీ చేశారు. అయితే, ఆ ఆదేశాలను ఉల్లంఘించి ధర్నా నిర్వహించారనే ఆరోపణలపై ప్రొఫెసర్ కాసింపై ఐపీసీ సెక్షన్ 188 (ప్రభుత్వ ఉద్యోగి ఆదేశాల ఉల్లంఘన) కింద పోలీసులు రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. దీనిని సవాల్ చేస్తూ ప్రొఫెసర్ కాసిం హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.



**టి. రాహుల్,**
అడ్వకేట్, తెలంగాణ హైకోర్టు

**వాదనలు - తీర్పు**

పిటిషనర్ తరపున న్యాయవాది టి. రాహుల్ వాదనలు వినిపిస్తూ.. "సెక్షన్ 188 కింద కేసు నమోదు చేయాలంటే సెక్షన్ 195 CrPC ప్రకారం సంబంధిత ప్రభుత్వ అధికారి (రిజిస్ట్రార్) నేరుగా మేజిస్ట్రేట్‌కు రాతపూర్వక ఫిర్యాదు చేయాలి. కానీ ఇక్కడ పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చట్టవిరుద్ధం" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన గౌరవ న్యాయమూర్తి.. చట్టం నిర్దేశించిన పద్ధతిలో ఫిర్యాదు అందలేదని పేర్కొంటూ, ప్రొఫెసర్ కాసింపై ఉన్న క్రిమినల్ చర్యలను రద్దు చేస్తూ తీర్పునిచ్చారు. చట్టబద్ధమైన విధానపరమైన రక్షణలు ఉన్నప్పుడు వాటిని అతిక్రమించి ప్రాసిక్యూషన్ కొనసాగించడం సరైనది కాదని కోర్టు అభిప్రాయపడింది.

# ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ కు హాజరైన సీఎం చంద్రబాబు...

అమరావతి, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌గా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ ముందడుగు వేసింది. భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకుని, యువతకు ఉజ్వల అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన 'ఇండియాఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐబీఎం, ఐఐటీ మద్రాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో ఏడు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి, దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం. ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

* **ఒప్పందం - 1: యూఎన్ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐక్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

* **ఒప్పందం - 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ**

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్



డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

* **ఒప్పందం - 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ**

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీప్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

* **ఒప్పందం - 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం**

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్‌నెక్స్ జెన్ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

* **ఒప్పందం - 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం**

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

* **ఒప్పందం - 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం**

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐక్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

* **ఒప్పందం - 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆరు ఈకామర్స్ సంస్థలకు కేంద్రం నోటీసులు..

ఢిల్లీ, ఫిబ్రవరి 20 (భారత శక్తి): దేశంలో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ జామర్లు, ఇతర వైర్‌లెస్ పరికరాలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న ఆరు ఈకామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్లు, యాంటీడ్రోన్ సిస్టమ్స్ వంటి నిషేధిత పరికరాలను విక్రయించడంపై సీసీపీఏ తీవ్రంగా స్పందించింది. నోటీసులు అందుకున్న సంస్థలలో ఎవర్‌సే, ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్, జావియట్ ఏరోస్పేస్, ఎయిర్‌వన్ రోబోటిక్స్, మావెరిక్ డ్రోన్స్ & టెక్నాలజీస్ ఉన్నాయి. ఈ సంస్థలు వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019తో పాటు, టెలికాం, వాణిజ్య నియంత్రణ చట్టాలను ఉల్లంఘించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్ 1933 ప్రకారం డ్రోన్ జామర్లు, సిగ్నల్ జామింగ్ పరికరాల అమ్మకాలపై కఠినమైన నియంత్రణలు ఉన్నాయి. టెలికాం విభాగం, వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ నుంచి తప్పనిసరిగా లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ ఏజెన్సీలు, శాంతిభద్రతల పరిరక్షణ సంస్థలకు మాత్రమే వీటిని కొనుగోలు చేసే అధికారం ఉంటుంది. ఈ నేపథ్యంలో, గత రెండేళ్లలో ఎన్ని యూనిట్లు విక్రయించారు, వాటిని ఎక్కడ నుంచి సేకరించారు, దిగుమతి లైసెన్సులు, కొనుగోలుదారుల పూర్తి వివరాలు సమర్పించాలని సీసీపీఏ ఆ సంస్థలను ఆదేశించింది. ఈకామర్స్ నిబంధనల ప్రకారం, తమ ప్లాట్‌ఫామ్‌లపై చట్టవిరుద్ధమైన వస్తువుల అమ్మకాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థలదేనని, దీన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కేంద్రం స్పష్టం చేసింది.

## టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్.. ఏప్రిల్ 1 నుంచి కొత్త విధానం!

ఢిల్లీ, ఫిబ్రవరి 20 (భారత శక్తి): జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఇది అత్యంత కీలకమైన అప్‌డేట్. దేశవ్యాప్తంగా ఉన్న టోల్ ప్లాజాల్లో నగదు రూపంలో రుసుము చెల్లించే విధానానికి స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులు పూర్తిగా రద్దు కానున్నాయి. ఆ తర్వాత టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ వంటి డిజిటల్ మార్గాల ద్వారానే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది. ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది. ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు. తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

## భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు

ఢిల్లీ, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారంభించింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఈ సేవలు ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

## తెలంగాణలో 'ఏఐ స్టార్టప్ విలేజ్'.. ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో ప్రసంగించిన సీఎం.. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని అన్నారు.

* **భారత్ అలాంటి తప్పిదం చేయకూడదు..**

ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

* **దేశానికి జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరం..**

దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని ఆయన నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, అప్లికేషన్లు భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు.

* **హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్**

ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం రాష్ట్రాల సమన్వయంతో జాతీయ "ఏఐ వార్ రూమ్" ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు.

* **యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలి..**

ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని అన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

* **ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి..**

స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే "ఏఐ స్టార్టప్ విలేజ్"ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు.

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!: మంత్రి నారా లోకేశ్

అమరావతి, ఫిబ్రవరి 20 (భారత శక్తి): వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కేలేదని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు. ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

## స్కూల్ స్టూడెంట్‌లా పాక్ ప్రధాని..


ఫిబ్రవరి 20:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో దౌత్య మర్యాదలకు కొత్త భాష్యం చెబుతున్నారు. వాషింగ్టన్‌లో గురువారం జరిగిన 'బోర్డ్ ఆఫ్ పీస్' సదస్సులో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పట్ల ఆయన వ్యవహరించిన తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గాజా పునర్నిర్మాణం కోసం ఉద్దేశించిన ఈ ఉన్నత స్థాయి సమావేశం కాస్తా పాక్ ప్రధానికి జరిగిన 'అవమానం'తో వార్తల్లోకి ఎక్కింది.

**"నిలబడి సాక్ష్యం చెప్పు.."**

సమావేశంలో భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల గురించి ట్రంప్ ప్రసంగిస్తూ.. గతంలో తాను రెండు దేశాల మధ్య యుద్ధాన్ని ఎలా ఆపగలిగారో వివరించారు. "భారత్, పాకిస్థాన్ మధ్య పెను యుద్ధం జరగకుండా నేనే అడ్డుకున్నాను. వాణిజ్యపరమైన కఠిన ఆంక్షలు విధిస్తానని హెచ్చరించి కోట్ల మంది ప్రాణాలను కాపాడాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత ఎదురుగా కూర్చున్న షెహబాజ్ షరీఫ్‌ను ఉద్దేశించి.. "ఇది నిజమే కదా? నీకు తెలిసిన సత్యాన్ని అందరి ముందు నిలబడి చెప్పు" అంటూ అనూహ్యమైన ఆదేశం జారీ చేశారు.

## టెక్నాలజీలో భారత్ కీలక ముందడుగు.. 'పాక్స్ సిలికా' కూటమిలో చేరిక!

ఢిల్లీ, ఫిబ్రవరి 20:ప్రపంచ టెక్నాలజీ రంగంలో భారత్ మరో వ్యూహాత్మక ముందడుగు వేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్ల సరఫరా వ్యవస్థను సురక్షితం చేసే లక్ష్యంతో అమెరికా నేతృత్వంలో ఏర్పాటైన 'పాక్స్ సిలికా' కూటమిలో భారత్ అధికారికంగా సభ్యదేశంగా చేరింది. శుక్రవారం నాడు ఈ చారిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. 'సిలికాన్ ద్వారా శాంతి' అనే అర్థం వచ్చేలా ఈ కూటమికి 'పాక్స్ సిలికా' అని పేరు పెట్టారు. సెమీకండక్టర్ల తయారీలో కీలకమైన సిలికా ఆధారిత సాంకేతికతతో ప్రపంచ ఆర్థిక భద్రతను పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశం. అమెరికాతో పాటు జపాన్, దక్షిణ కొరియా, యూకే, ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్ వంటి దేశాలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో ఈ కూటమి ప్రారంభమైనప్పటికీ, తాజాగా భారత్ చేరికతో దీనికి మరింత బలం చేకూరినట్లయింది. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్, అపారమైన సాఫ్ట్‌వేర్ నైపుణ్యం కలిగిన భారత్‌ను చేర్చుకోవడం ఈ కూటమికి వ్యూహాత్మకంగా చాలా ముఖ్యం. ముఖ్యంగా, టెక్నాలజీ తయారీ రంగంలో చైనా ఆధిపత్యాన్ని తగ్గించి, భారత్‌ను ఒక గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. ఇటీవల భారత ఉత్పత్తులపై అమెరికా టారిఫ్‌లను తగ్గించిన నేపథ్యంలో ఈ పరిణామం ఇరు దేశాల మధ్య విశ్వాసాన్ని మరింత బలపరిచింది. ఈ కూటమి కేవలం చిప్స్ తయారీకే కాకుండా, ఏఐ చిప్స్‌కు అవసరమైన లిథియం వంటి ఖనిజాల సరఫరా, 6జీ టెక్నాలజీ అభివృద్ధి, టెక్నాలజీ చోరీ నివారణ వంటి అంశాలపై కూడా దృష్టి సారిస్తుంది. ఈ ఒప్పందం ద్వారా 'ఇండియా సెమీకండక్టర్ మిషన్'కు భారీ పెట్టుబడులు రావడంతో పాటు, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు తమ ఏఐ మౌలిక సదుపాయాలను భారత్‌లో ఏర్పాటు చేసే అవకాశాలు మెరుగయ్యాయి.




# బల్దియా 'త్రిశూల' వ్యూహం..

# ఉద్యోగుల పాలిట 'శాపం'!

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి) : కోట్లాది రూపాయల బడ్జెట్.. కోటి మందికి పైగా జనాభా.. విశ్వనగరంగా వెలుగొందుతున్న హైదరాబాద్‌కు గుండెకాయ వంటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) నేడు అంతర్గత సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు ఇతర శాఖల నుంచి వచ్చి చేరిన 'డెప్యూటేషన్' అధికారుల అలిఖిత సామ్రాజ్యం, మరోవైపు శాస్త్రీయత లేని మూడు కమిషనరేట్ల విభజన ప్రక్రియ బల్దియా ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సొంత ఇంటిని చక్కదిద్దుకోవాల్సిన యంత్రాంగం, 'పరాయి' పాలనలో బందీ కావడంతో క్షేత్రస్థాయిలో పౌర సేవలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి.

*** ఏళ్ల తరబడి తిష్ట.. నిబంధనలు తుంగలో!**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం డెప్యూటేషన్ గడువు గరిష్టంగా మూడేళ్లు. కానీ, బల్దియాలో కథ వేరు. నీటి పారుదల, R&B, టౌన్ ప్లానింగ్ (DTCP) వంటి శాఖల నుంచి వచ్చిన అధికారులు దశాబ్ద కాలంగా ఇక్కడే పాతుకుపోయారు.

సిండికేట్ పాలన: ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో పదేళ్లుగా కొనసాగుతున్న కొందరు అధికారులు ఒక 'సిండికేట్'గా ఏర్పడి, టెండర్ల కేటాయింపులో చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జవాబుదారీతనం ఎక్కడ?: ఏదైనా అవినీతి విచారణ ఎదురైతే, వెంటనే తమ మాతృశాఖలకు వెళ్ళిపోయే వెసులుబాటు ఉండటం వీరికి 'రక్షణ కవచం'గా మారింది. దీనివల్ల సంస్థ నిధులు పక్కదారి పడుతున్నా అడిగే నాథుడే కరువయ్యారు.

*** జీవోల 'మాయాజాలం'.. అటకెక్కిన ప్రమోషన్లు:**

మున్సిపల్ కేడర్‌ను బలోపేతం చేసేందుకు 2013లో తెచ్చిన జీవో 92 ప్రకారం 2,607 కొత్త పోస్టులు మంజూరయ్యాయి. కానీ, ఈ పోస్టులన్నీ డెప్యూటేషన్ అధికారుల పరమవడమే విషాదం.

జీవో 156 శాపం: తెలంగాణ మున్సిపల్ సర్వీస్ రూల్స్ (జీవో 156) సీనియారిటీ విషయంలో స్పష్టత ఇవ్వలేకపోయింది. చుట్టుపక్కల మున్సిపాలిటీల నుంచి విలీనమైన ఉద్యోగులకు, మాతృ సంస్థ ఉద్యోగులకు మధ్య 'సీనియారిటీ రణరంగం' నడుస్తోంది. దీనివల్ల అర్హులైన పాత ఉద్యోగులకు పదోన్నతులు దక్కక, మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు.

*** విభజన గుబులు.. స్థానికతకు 'పాతర'**

పాలనను వికేంద్రీకరించేందుకు బల్దియాను మూడు కమిషనరేట్లుగా విడగొట్టే ప్రక్రియ ఇప్పుడు ఉద్యోగుల పాలిట పిడుగులా మారింది.

* ఆధార్‌ను విస్మరిస్తారా?: బదిలీల్లో ఉద్యోగి నివాస ప్రాంతాన్ని (స్థానికతను) పరిగణనలోకి తీసుకోవాలన్న కనీస ధర్మాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది. ఆధార్ కార్డు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలన్న డిమాండ్‌ను బుట్టదాఖలు చేయడంపై ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

2. ప్రయాణ భారంతో సేవలు కుంటు: నగరం ఒక చివరన ఉండేవారిని మరో చివరన ఉన్న కమిషనరేట్‌కు కేటాయిస్తే, రోజుకు 4 గంటల సమయం ప్రయాణానికే సరిపోతుంది. ఇది పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

3. ఆప్షన్ల తిరస్కరణ: ఉద్యోగుల నుంచి 'ఆప్షన్లు' తీసుకోకుండా మొండిగా ముందుకెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

*** పరిష్కార మార్గాలు ఇవే..**

బల్దియా వ్యవస్థ ప్రక్షాళన జరగాలంటే ప్రభుత్వం తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని






విశ్లేషకులు సూచిస్తున్నారు:

* తక్షణ వాపస్: మూడేళ్ల గడువు ముగిసిన ప్రతి డెప్యూటేషన్ అధికారిని తక్షణమే మాతృశాఖకు పంపాలి.

* విజిలెన్స్ విచారణ: గత ఐదేళ్లుగా కీలక పోస్టుల్లో పాతుకుపోయిన అధికారుల ఆస్తులపై సమగ్ర విచారణ జరపాలి.

* ప్రత్యేక నియామకాలు: ప్రసాదరావు కమిటీ సూచనల మేరకు ఖాళీగా ఉన్న 2,607 పోస్టులను రెగ్యులర్ నియామకాల ద్వారా భర్తీ చేసి, మున్సిపల్ కేడర్‌ను కాపాడాలి.

* శాస్త్రీయ విభజన: బదిలీల్లో ఉద్యోగుల సమ్మతిని, నివాస ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుని పారదర్శకత పాటించాలి.

హైదరాబాద్‌ను 'గ్లోబల్ సిటీ'గా మార్చాలంటే ముందుగా బల్దియా పరిపాలనను గాడిలో పెట్టాలి. పరాయి పెత్తనం పోయి, మాతృ సంస్థ ఉద్యోగులకు గౌరవం దక్కినప్పుడే నగరాభివృద్ధి సాధ్యం. లేదంటే ఈ 'త్రిశూల' విభజన పౌర సేవలను మరింత సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉంది.

# ఈ తీర్పు చరిత్రాత్మకం..



బోయనపల్లి రమణారావు
9390267118

ముంబై హైకోర్టుకు చెందిన ఔరంగాబాద్ బెంచ్ ఇటీవల పిల్లల సంరక్షణ విషయంలో ఒక కీలకమైన, ఆసక్తికరమైన తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ప్రధానంగా "పిల్లల సంక్షేమమే పరమావధి" అనే సూత్రంపై ఆధారపడి ఉంది.

**తీర్పు నేపథ్యం ఒకసారి చూస్తే..**

ఒక భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా వారు విడివిడిగా ఉంటున్నారు. వారి కుమారుడు తల్లి వద్ద పెరుగుతున్నాడు. అయితే, తండ్రి తన బిడ్డను తన వద్దకు పంపాలని లేదా కనీసం తనను కలిసే అవకాశం కల్పించాలని కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కిషోర్ సంత్ నేతృత్వంలోని బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది.

**కోర్టు వెల్లడించిన ముఖ్యాంశాలు:**

తండ్రి హక్కు కంటే పిల్లల ఇష్టమే ముఖ్యం: పిల్లల కస్టడీ విషయంలో తండ్రికి ఉండే సహజ సిద్ధమైన హక్కుల కంటే, ఆ పిల్లల మానసిక స్థితి మరియు వారి అభివృద్ధికి ఏది మంచిదనేదే కోర్టుకు ముఖ్యమని పేర్కొంది. పిల్లవాడు చాలా కాలంగా తల్లి వద్దే పెరుగుతున్నప్పుడు, అకస్మాత్తుగా తండ్రి వద్దకు పంపడం వల్ల ఆ బిడ్డ మానసిక ఆందోళనకు గురయ్యే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసులో తండ్రి ప్రవర్తనను గమనించిన కోర్టు, ఆయనకు పిల్లవాడిపై ప్రేమ కంటే "అజమాయిషీ" చేయాలనే పంతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. పిల్లవాడు తండ్రి దగ్గరకు వెళ్లడానికి ఇష్టపడకపోవడాన్ని కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. కేవలం తండ్రి కాబట్టి పిల్లవాడు తన వద్దే ఉండాలని కోరడం సరికాదని, తల్లి కూడా పిల్లలను పెంచే పూర్తి సామర్థ్యం కలిగి ఉంటుందని స్పష్టం చేసింది.

తీర్పు సారాంశం. తల్లి వద్ద పెరుగుతున్న బిడ్డను బలవంతంగా తండ్రికి అప్పగించలేమని కోర్టు స్పష్టం చేసింది. పిల్లల సంరక్షణ అనేది కేవలం చట్టపరమైన హక్కు కాదు, అది వారి భవిష్యత్తు, భావోద్వేగాలకు సంబంధించిన విషయం. తల్లిదండ్రుల మధ్య గొడవల్లో పిల్లలు బలి కాకూడదని ఔరంగాబాద్ బెంచ్ తన తీర్పులో నొక్కి చెప్పింది. ఈ తీర్పు కేవలం ఆ నిర్దిష్ట కేసులోని పరిస్థితులను బట్టి ఇవ్వబడింది. ప్రతి కేసులోనూ పిల్లల వయస్సు, తల్లిదండ్రుల ఆర్థిక స్థితిగతులు, పిల్లల ఇష్టాయిష్టాలను బట్టి తీర్పులు మారుతూ ఉంటాయి.



ఎల్బీనగర్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో శుక్రవారం మధ్యాహ్నం12 గంటలకు చట్నీస్ హోటల్ లో ఇడ్లీ స్టీమర్ పేలడంతో అల్పాహారం తినడానికి వచ్చిన వారు పరుగులు పెట్టారు. ఈ పేలుడు దాటికి వంటగదిలో పని చేస్తున్న నలుగురు హోటల్ పనివాళ్లకు గాయాలు అయ్యాయి.వారిని వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. గాయపడిన వారు చత్తీస్గడ్ రాష్ట్రానికి బలోడా బజార్ డిస్ట్రిక్ట్ చెందిన జోగేశ్వర్, దయా, సుమిత్, సునీల్ గా ఎల్బీనగర్ పోలీసులు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని సీఐ వినోద్ కుమార్ తెలిపారు.

# బి.యన్.రెడ్డి నగర్ అభివృద్ధి పనులకు సహకరించాలి..



*** ఎంపీ ఈటల రాజేందర్‌కు మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి.**

హయత్‌నగర్: ఫిబ్రవరి 20 (భారతశక్తి): బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. షామీర్‌పేటలోని ఎంపీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లోని పలు అంశాలపై చర్చించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా ఈటలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యేలా చూడాలని కోరారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ.. డివిజన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, నాయకులు పవన్ రెడ్డి, రవిశంకర్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ తెలంగాణ జర్నలిస్టుల ఇండ్లకే రేవంత్ గురి..!

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (భారత శక్తి): మూసీ సుందరీకరణ పేరిట లక్షన్నర కోట్లు కొల్లగొట్టే ప్లాన్ వేసి వేలాది పేదోళ్ల ఇళ్లను కూలగొట్టేందుకు వేసిన ప్లాన్, తీవ్ర ప్రజా వ్యతిరేకత వల్ల బెడిసి కొట్టడంతో కొన్నాళ్ల పాటు నిశ్శబ్దంగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ పంజా విసిరారు. ఈసారి మూసీ సుందరీకరణలో భాగంగా దేశంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని 5 వేల కోట్ల ప్రజా ధనం వెచ్చించి నిర్మించే పని మొదలుపెట్టాడు. దీని కోసం ఈ వారం చుట్టుపక్కల ఉన్న కొన్ని అపార్ట్‌మెంట్లు, భూములకు భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేశారు. ముఖ్యంగా అందులో లంగర్ హౌజ్ వద్ద ఉన్న మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ కూడా ఉండటం పలువురిని షాక్‌కు గురి చేసింది. ఎందుకంటే తెలంగాణలో ఎంతో పాపులర్ జర్నలిస్టులు, మేధావులు నివసించే అపార్ట్‌మెంట్ అది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, ప్రముఖ యూట్యూబర్ చందు తులసి,




రేవంత్ రెడ్డికి కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన ఆర్టిస్ట్ రమణా రెడ్డి, ఇంకెందరో ప్రముఖ జర్నలిస్టులు ఇదే అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో నివసిస్తూ ఉంటారు. ఈ వార్త బయటికి పొక్కడంతో ఒక్కసారిగా తెలంగాణలో అలజడి రేగింది. సామాన్యుల ఇండ్ల మీదికి గత రెండేళ్లుగా బుల్డోజర్లు పంపుతున్న రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా తెలంగాణలో ప్రముఖ జర్నలిస్టులను, మేధావుల ఇండ్లను టార్గెట్ చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది.దేశ చరిత్రలోనే బహుశా తొలిసారిగా ఒక విగ్రహం పెట్టడానికి 15 ఏళ్ల క్రితమే కట్టిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ను కూలగొట్టడానికి ప్లాన్ వేసిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అపఖ్యాతి సాధిస్తున్నాడు. గౌరవ కింగ్ అనుముల రేవంత్ రెడ్డి, మీరు మా అపార్ట్‌మెంట్లను కూల్చడానికి మీ బుల్డోజర్‌ను పంపించాలని నోటీసులు ఇచ్చారు.450 కుటుంబాలు మీ బుల్డోజర్ కిందనే పడుకుంటాయి. దయచేసి దానిని మాపై నడపండి, అప్పుడు మీరు మొత్తం భారతదేశంలో కింగ్ గా ప్రసిద్ధి చెందుతారు.గాంధీ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేయనున్నందున ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు అందుకున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్స్‌కు చెందిన ఒక వృద్ధ నివాసి.5 వేల కోట్ల గాంధీ విగ్రహం కావాలంటే రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర పెట్టుకోమని చెప్పండి. కష్టపడి పైసా పైసా కూడాబెట్టి మేము ఇల్లు కట్టుకుంటే మీ ఇష్ట ప్రకారం ఖాళీ చేయండి అంటే ఎలా?రూ.5000 కోట్లతో మూసీ నది ఒడ్డున భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఈసి, మూసీ నదుల సంగమం వద్ద ఉన్న పది ఎకరాల భూసేకరణకు నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీరు మూసీని సుందరీకరణ చేసుకోడానికి 450 కుటుంబాలను రోడ్డు మీద పడేస్తాను అంటే మేము ఎక్కడికి వెళ్ళాలి.

*** ప్రభుత్వమే ఇలా చేస్తే మేము ఇంక ఎవరికి చెప్పుకోవాలి..?**

మహాత్మా గాంధీ ఏమైనా నాకు విగ్రహం కావాలని అడిగారా.. మీ గొప్పల కోసం మీరు చేసి మమ్మల్ని రోడ్డున మీద పడేస్తానంటే ఇదెక్కడి ఎక్కడి న్యాయమని గగ్గోలు పెడుతున్నారు అపార్ట్మెంట్ వాసులు...

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.